# ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

వేడుకల్లో పాల్గొన్న మంత్రి గంగుల కమలాకర్



2లో...

కరీంనగర్ వార్త



గురువారం 25, ఆగష్టు 2022 | 16 పేజీలు




## కార్డులు వస్తలేవ..!

రవాణాశాఖలో గందరగోళం

వాహనదారులకు తప్పని తిప్పలు

కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త: డ్రైవింగ్ లైసెన్స్ పొందడం సులువు అంటూ రవాణాశాఖ అధికారులు ప్రకటనలు చేస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. వాహన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుక్ చేసుకుని సంబంధిత పత్రాలు సమర్పించినప్పటికీ వాహనదారులకు సకాలంలో కార్డులు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కార్డు కోసం ధరఖాస్తు చేస్తున్నప్పుడు చిరునామా సరిగ్గా నమోదు చేసినా కార్డులు మాత్రం ఇంటికి చేరడం లేదు. నెలల తరబడి కార్డుల ప్రింటింగ్‌కు రవాణాశాఖ అదికారులు సమయం తీసుకుంటుండగా మరో వైపు ప్రింట్ అయిన కార్డులను వాహనదారులకు అందించడంలో విఫలమవుతున్నారు. 2వపేజీలో...

## కెసిఆర్ శాంతి భద్రతలపై సమీక్ష పెట్టడం విడ్డూరం



కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ శాంతి భద్రతల సమస్యపై ఉన్నతస్థాయి రివ్యూ నిర్వహించడం విడ్డూరమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ అన్నారు. కరంనగర్‌లోని సీఎం కన్వెన్షన్ హాలులో బుధవారం సాయంత్రం ఉమ్మడి జిల్లాల నేతలతో జరిగిన బిజెపి జోనల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే శుక్రవారం హైదరాబాద్‌లో ఘర్షణలు సృష్టించేందుకు కెసిఆర్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. పాదయాత్రను అడ్డుకుని, టిఆర్ఎస్ గుండాలతో దాడి చేయించి గొడవకు కారకుడు కెసిఆరే అని తెలిపారు. లిక్కర్ స్కాంలో తన బిడ్డ ప్రమేయంపై జరుగుతున్న చర్చను దారి మళ్లించేందుకు సీఎం చేస్తున్న కుట్రలో భాగమేనన్నారు. ప్రజాసంగ్రామ యాత్రకు వస్తున్న స్పందనను చూసి తట్టుకోలేక అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. 2వపేజీలో...

యాత్రకు స్పందన చూసి తట్టుకోలేక అడ్డుకునే కుట్ర

సిఎం ఎన్ని చేసినా పాదయాత్రను ఆపేది లేదు

బిజెపి అధికారంలో రావాలంటే మునుగోడులో గెలవాల్సిందే

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్

## పేదలకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం

- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల



2వపేజీలో...

ధర్మపురి, ప్రభాతవార్త : నిరుపేదలకు అన్ని రంగాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.

## మల్టీపర్పస్ పాఠశాల పనులను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్

కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త: కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ ఓల్డ్ హైస్కూల్‌లో నూతనంగా నిర్మాణం చేస్తున్న మల్టీపర్పస్ పాఠశాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ ఓల్డ్ హైస్కూల్‌లో రూ. 2.65 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మల్టీపర్పస్ పాఠశాలను కలెక్టర్ పర్యవేక్షించారు.




2 లో..

## సిఎం పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి



- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ - హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

ఆగస్టు 29న పెద్దపల్లి జిల్లాలో జరిగే సిఎం పర్యటన జరిగే విధంగా ఏర్పాట్లు చేస్తూ సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ ముఖ్యమంత్రి పర్యటన మేరకు అధికారులకు పలు సూచనలు చేశారు. 16వ పేజీలో...

# కార్డులు వస్తలేవ్

మొదటి పేజీ తరువాయి

రవాణా సేవలు పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లోకి మారాయి. ప్రభుత్వం పారదర్శక సేవలందించేందుకు రవాణాశాఖలో ఆన్‌లైన్ వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. చాలా మంది ఇంటి నుంచే కార్యకలాపాలు కొనసాగిస్తున్నప్పటికీ కార్డుల కోసం సుదూర ప్రాంతాల నుంచి ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ప్రతి రోజు వాహన రిజిస్ట్రేషన్, లైసెన్స్, రెన్యూవల్స్, చిరునామా మార్పులకు సంబంధించి నెలకు దాదాపు 5 వేలకు పైగా కార్డులు జారీ అవుతున్నాయి. తపాలా శాఖ సిబ్బంది నేరుగా రవాణా కార్యాలయానికి వెళ్లి కార్డులను తీసుకుని దానిపై ఉన్న చిరునామా ఆధారంగా పంపిస్తుంటారు. చాలా ప్రాంతాల్లో కార్డుల్లో ఉన్న చిరునామాలో సంబంధిత వ్యక్తులు లేకపోవడంతో సదరు చిరునామా ఎక్కడ ఉందో తెలియలేదని చెబుతూ అధిక శాతం కార్డులు తిరిగి రవాణాశాఖ కార్యాలయానికి వచ్చేస్తున్నాయి. తిరిగి వచ్చిన కార్డులకు సంబంధించిన ఎటువంటి సమాచారం ఉండకపోవడంతో వాహనదారులు ఆర్టీవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

**కార్డుల చిరునామాకు ఇక్కట్లే..:** చిరునామా తప్పుగా నమోదై వెనక్కి వచ్చిన కార్డులను రవాణా శాఖ అధికారులు భద్రపరచాలి. సంబంధిత వ్యక్తులు వచ్చినపుడు వారికి ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ప్రస్తుతం కార్డులు ఎక్కడ ఉన్నాయో తెలియక సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారు. తిరిగి వచ్చిన కార్డుల వివరాలను నమోదు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో కార్డుల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ధరఖాస్తులో చిరునామా నింపే సమయంలో తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

**ఆధార్ కార్డులోని చిరునామా వల్లనే..:** రవాణా సేవలు పొందాలంటే కచ్చితంగా ఆధార్ కార్డు ఉండాలి. అందులో ఉండే చిరునామా ఆధారంగా నమోదు చేస్తారు. ఆధార్ కార్డుతో పాటు, ప్రస్తుతం వారు నివాసం ఉంటున్న చిరునామా జిరాక్సును కూడా జతచేస్తున్నారు. ఇక్కడే సమస్య ఏర్పడుతోంది. ఆధార్‌లో ఉన్న చిరునామాని మాత్రమే ప్రామాణికంగా తీసుకుని స్పీడ్ పోస్ట్ పంపిస్తున్నారు. చాలా మంది ప్రజలు ఆధార్ కార్డులు పొందేటప్పుడు ఒక చిరునామాలో ఉన్న తర్వాత వేరే చోటకు వెళ్లిపోతున్నారు. దీంతో ఆధార్ చిరునామా ప్రకారం వెళుతున్న కార్డులు తిరిగి వచ్చేస్తున్నాయి.

**కార్డుల మిస్సింగ్‌కు అవకాశం లేదు.**

**మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్, ఉమ్మడి జిల్లా రవాణా శాఖ అధికారి**

వాహనదారుల రిజిస్ట్రేషన్, లైసెన్స్, రెన్యూవల్స్ సంబంధించిన కార్డులన్నీ పోస్టు ద్వారా పంపిస్తున్నాం.. ఏదైనా ఇతర కారణాలతో కార్డులు తిరిగి రవాణాశాఖ కార్యాలయానికి వస్తే భద్రపరుస్తున్నాం. కార్యాలయానికి వచ్చిన వారికి కార్డులు అందజేస్తున్నాం.. చిరునామాలో సాంకేతిక సమస్యలు ఎదురైతేనే కొంత మందికి కార్డులు చేరడం లేదు. స్లాట్ బుక్ చేసుకునే సమయంలోనే సరైన చిరునామా, వివరాలన్నీ నమోదు చేస్తే ఎటువంటి సమస్యలు తలెత్తే అవకాశాలుండవు.

# శాంతి భద్రతల పరిస్థితులపై సమీక్ష



**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** కరీంనగర్ కమిషనరేట్‌లోని శాంతి భద్రతల పరిస్థితులను బుధవారం అడిషనల్ డిజిపి నాగిరెడ్డి సమీక్షించారు. కరీంనగర్‌లో శాంతి భద్రతల పరిస్థితులపై సమీక్ష సమావేశానికి హాజరైన అడిషనల్ డిజిపికి పోలీస్ కమిషనర్ సత్యనారాయణ పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి శ్రీనివాస్, ఎసిపిలు తుల శ్రీనివాస్‌రావు, కరుణాకర్‌రావులతో పాటు పలువురు పోలీసు అధికారులున్నారు.

# కెసిఆర్ శాంతి భద్రతలపై సమీక్ష పెట్టడం విడ్డూరం

మొదటి పేజీ తరువాయి

సీఎం ఎన్ని కుట్రలు చేసినా, కేసులు పెట్టినా బెదిరించినా పాదయాత్రను ఆపే ప్రసక్తే లేదన్నారు. మునుగోడు బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రజలకు, భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఒక ఏడాదిలో బిజెపి నిర్వహించిన బహిరంగ సభలు మరే ఇతర పార్టీలు నిర్వహించలేదన్నారు. ఆ ఘనత బిజెపికే దక్కిందన్నారు. వరంగల్‌లో ఈ నెల 27న జరగబోయే 3 వ విడత పాదయాత్రను సైతం సక్సెస్ చేసి తీరుతామన్నారు. కెసిఆర్ రాక్షస పాలన నుంచి విముక్తి కల్పించడంతో పాటు బిజెపి అధికారంలోకి రావడమే ముందున్న లక్ష్యమని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి రావాలంటే మునుగోడు ఎన్నికల్లో గెలిచి తీరాల్సిందేనన్నారు. అందుకోసం ప్రతి బిజెపి కార్యకర్త మునుగోడు వచ్చి ఇంటింటికీ తిరిగి పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. ఈ నెల 27న వరంగల్‌లోని ఆర్ట్స్ కాలేజీలో 3వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు నిర్వహించి తీరుతామన్నారు. వరంగల్ సభ సక్సెస్‌తో మరోసారి బిజెపి సత్తా చాటుతామన్నారు. బిజెపి నేతలు మాజీ ఎంపి వివేక్, లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే శోభ, జోనల్ నాయకులు, వివిధ జిల్లాల నాయకులు తదితరులున్నారు.

# సెప్టెంబర్ 10 న సీఎం కేసిఆర్ జగిత్యాలకు రాక

**- సభ స్థలాన్నిపరిశీలించిన మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా కలెక్టర్ రవి**

**- ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, విద్యాసాగర్ రావు, రమేష్ బాబు**





**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ జగిత్యాల జిల్లాకు రానున్న దృష్ట్య భహిరంగా సభ స్థలాన్ని, సభ ఏర్పాట్లను బుదవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా కలెక్టర్ జి. రవి, జగిత్యాల,కోరుట్ల, వెములవాడ ఎమ్మెల్యేలు సంజమ్ కుమార్, విద్యాసాగర్ రావు, రమేష్ బాబు జడ్పి చైర్మన్ దావ వసంత, ఎస్పీ సింధు శర్మ అదనపు కలెక్టర్‌లు బి ఎస్ లత, అరుణశ్రీ అర్‌అండ్ బి ,అర్‌డిఓ వివిధ శాఖల అధికారులు పరిశీలించారు.

# పేదలకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు బుధవారం చెక్కులను పంపిణీ చేశారు. 74 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు గాను రూ.21,72,500ల విలువల గల చెక్కులను పంపిణీ చేయగా, 15 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ.15 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా మంది పేదవారు అనారోగ్యానికి గురైతే వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉండగా వైద్యం కోసం అప్పులు చేస్తున్నారని దాంతో ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి అండగా నిలవాలని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికసాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో పేద కుటుంబాలలో తమ కూతుళ్ళ వివాహం చేయడం ఎంతో ఖర్చుతో కూడుకున్నదని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కుటుంబాల్లో పెద్ద కొడుకుగా అండగా నిలుస్తూ కళ్యాణలక్ష్మి పథకంతో ఆర్థికసాయం అందిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పేద కుటుంబాల్లో ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపకంగా ప్రభుత్వ సాయం అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ దావ వసంత, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, ఎంపీపీ చిట్టిబాబు, జడ్పీటీసీ సభ్యురాలు బత్తిని అరుణ, ఏఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు హాజరైన జగిత్యాల జిల్లా నాయకులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్ తండ్రి ఈటెల మల్లయ్య(104) అనారోగ్యంతో మరణించడంతో హుజూరాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండల కేంద్రంలో బుధవారం నాడు జరిగిన అంత్యక్రియల కార్యక్రమానికి జగిత్యాల జిల్లా నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అంత్యక్రియల కార్యక్రమానికి హాజరైన వారిలో జడ్సి మాజీ చైర్మన్ తుల ఉమ, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి షేక్ నర్సా రెడ్డి, నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ కమిటీ కన్వీనర్ గురజాల రాజారెడ్డి, కోరుట్ల ముదిరాజ్ మహాసభ నాయకులు బోయిని సత్యనారాయణ, మేడిపల్లి మాజీ ఎంపిపి పల్లి జమున తదితరులు పాల్గొన్నారు.



# మల్టీపర్పస్ పాఠశాల పనులను పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం భవిత సెంటర్‌ను సందర్శించి ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు. రేకుర్తిలో ఉన్న ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల ను సందర్శించి మౌళిక వసతుల నిర్వహణపై ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. బదిరుల ఆశ్రమ పాఠశాలలో మౌళిక వసతుల పునరుద్దరణకు ప్రతిపాదనలు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం సుభాష్‌నగర్‌లోని ఎస్సీ కళాశాల బాలికల హాస్టల్‌ను కలెక్టర్ సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రావు, టిఎస్ఈడబ్లుఐడిసి కార్యనిర్వాణాధికారి వి.విరుపాక్షి, ఉప కార్యనిర్వాహణాధికారి జి.నాగేశ్వర చారి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నేతినియాల్, ఏఎస్ డబ్ల్యూ హమీద్, ఎఫ్ఎవో రమారెడ్డి తదితరులున్నారు.



# ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

మొదటి పేజీ తరువాయి

**- వైభవంగా పోచమ్మ విగ్రహ పున:ప్రతిష్టాపన ఉత్సవాలు**

**- వేడుకల్లో పాల్గొన్న మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** పోచమ్మ తల్లి దయవల్ల సర్వజనులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆకాంక్షించారు. బుధవారం కోతిరాంపూర్‌లో నూతనంగా పునర్నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. గత సోమవారం నుంచి ఉత్సవాలు ప్రారంభం కాగా బుధవారం ఉదయం అమ్మవారి విగ్రహాన్ని పున: ప్రతిష్టించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. శ్రావణమాసం ఆఖరి బుధవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున డప్పు చప్పుళ్ల నడుమ బోనాలతో స్థానిక పోచమ్మ దేవాలయానికి వచ్చి మొక్కులు సమర్పించారు. మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ పున: ప్రతిష్ట కార్యక్రమాలు గత 3 రోజులుగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయన్నారు. ఆలయ పునర్నిర్మాణ పథకం కింద దేవదాయ ధర్మాదాయ శాఖ వారు 36 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని తెలిపారు. పోచమ్మ తల్లి దయవల్ల సర్వజనులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పోరేటర్లు లెక్కల స్వప్న వేణుగోపాల్, ఐలేందర్ యాదవ్, గందె మాధవి, చల్ల హరిశంకర్, కోల ప్రశాంత్ తదితరులున్నారు.



# వైకుంఠ రథం, ఫ్రీజర్‌ను ప్రారంభించిన ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ళ

## కల్వచర్ల నుంచి లొంక్కకేసారం వరకు రోడ్డు నిర్మాణంకు ప్రతిపాదనలు: శ్రీధర్ బాబు

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో వైకుంఠ రథంతో పాటు బాడీ ఫ్రీజర్‌ను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు బధవారం ప్రారంభించారు. వివారల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో నూతన వైకుంఠ రథంతో పాటు బాడీ ఫ్రీజర్‌కు సింగరేణి సంస్థ నుంచి సిఎస్ఆర్ నిధులు రూ.10 లక్షలను మంజూరు చేయించిన ఆయన వాటితో కొనుగోలు చేసిన నూతన వైకుంఠ రథంతో పాటు బాడీ ఫ్రీజర్ గ్రామా సర్పంచ్ గంట పద్మతో కలిసి మంథని ఎమ్మెల్యే (ఏఐసీసీ కార్యదర్శి) దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన



గ్రామంలోని ప్రజల అవసరాల దృష్ట్యా అలాగే గ్రామా సర్పంచ్ విన్నపంతో సింగరేణి సంస్థ నుంచి సిఎస్ఆర్ నిధులను కేటాయిచడం జరిగిందని, ఇప్పట్టికే ఈ గ్రామంలో పలు అభివృద్ధి కార్యమ్రాలకు రూ.28 లక్షల వరకు కేటాయించామని, మరిన్ని నిధులు కేటాయించి కల్వచర్ల నుంచి లొంక్కకేసారం వరకు రోడ్డు నిర్మాణంకు ప్రతిపాదనలను ప్రభుత్వంకు పంపించామని తెలిపారు. అదే విధంగా ఈ వైకుంఠ రథం ఎవరికి అవసరం పడకుండా అందరు భగవంతుని కృపతో బాగుండాలని అంకాక్షించారు. అదే విధంగా గ్రామంలో తలెత్తే సమస్యలను పరిష్కారించడంకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వేంట నాయకులు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, ఆర్జీ3 ఐఎన్‌టియూసీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు చావ గణేష్, బిరుదు భాగ్యలక్ష్మి, వీరబోయిన రాజమౌళి గౌడ్, కన్నూరి శ్రీనివాస్, ఒర్రె సదయ్య, బొల్లవరం బాస్కర్ రావు, అనవేన శ్రీనివాస్, కాట రాజేందర్, ఆసం రాజు, మెట్టు ప్రభాకర్, రొడ్డ సంపత్, ఆర్ల శ్రావణ్, బూస వెంకట రమణ, కన్నూరి సంపత్, కంది శ్రావణ్, మెట్టు వినోద్, గోనె రాము,అధిక సంఖ్యాలో పాల్గోన్నారు.

## శ్రీరామ ఛారిటబుల్ అధ్వర్యంలో మూగ అమ్మాయి వివాహానికి రూ.50 వేయిలు ఆర్థిక సహాయం

పెగడపల్లి - ప్రభాతవార్త :



శ్రీరామ ఛారిటబుల్ అధ్వర్యంలో పెగడపల్లి మండలం నంచర్ల గ్రామానికి చెందిన మూగ అమ్మాయి వివాహానికి రూ.50 వేయిలు ఆర్థిక సహాయం బుధవారం ట్రస్ట్ సభ్యులు అందజేశారు. నంచర్ల కేంద్రముగా పని చేస్తున్న శ్రీరామ ఛారిటబుల్ ట్రస్ట్ విన్నపం మేరకు దాతలు సహకరించారు. ట్రస్ట్ దాతల ద్వారా రూ.22560 నగదును వధువు పచ్చిమట్ల రజితకు అందజేశారు. ట్రస్ట్ విన్నపంతో శ్రీ సత్యసాయి అభయహస్తం సేవా సమితి జగిత్యాల వారు రూ.18 వేయిలు విలువ చేసే పుస్తె, మట్టెలు, పెళ్లి చీర, పెళ్లికి సంబంధించిన వస్తువులు అందించారు. నంచర్ల గ్రామానికి చెందిన తుమ్మల శ్రీధర్, దండు హరీష్ ఉచిత బ్యాండు, పచ్చిమట్ల సందీప్ కారు సౌకర్యాల రూపంలో రూ.10 వేయిలు సహకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చేపూరి మల్లేష్ గౌడ్, క్యాషియర్ లింగంపెల్లి లచ్చయ్య, నాయకులు మంత్రి రాములు, బుర్ర రాములు గౌడ్, రంగు ప్రభాకర్ గౌడ్, బాలసాని రఘుపతి, కుంటాల శ్రీనివాస్, తీగల తిరుపతి, కొమురయ్య, ముని, మహేంధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన శ్రీధర్ బాబు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన పలువురి మృతుల కుటుంబాలను మంథని ఎమ్మెల్యే (ఏఐసీసీ కార్యదర్శి) దుద్దిళ్ళ శ్రీధర్ బాబు బుధవారం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన తాడవేన రాజేశం, బర్ల రాములు కుటుంబాలను పర్మార్శించిన ఆయన అనతరం బుధవారం ఉదయం మరణించిన నాంసాని ఓదమ్మ (లక్ష్మి) భౌతికాయంకు మంథని ఎమ్మెల్యే (ఏఐసీసీ కార్యదర్శి) దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మండలంలోని నాయకులతో కలిసి నివాళ్ళు అర్పించారు. అలాగే ఇటీవలే ఆనారోగ్యంతో ఆసుపత్రిలో చిక్సితలు పొంది ఇంటికి వచ్చిన రాచకొండ శంకర్‌ను పర్మార్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఆయన వేంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, పన్నూరు ఎంపిటీసీ చిదం మహేష్, ఆర్జీ3 ఐఎన్‌టియూసీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు, వివిధ నాయకులున్నారు.

## కనగర్తిలో విద్యార్థులకు అల్పహారం

కోనరావు పేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అల్పహారం నిర్వహించారు. బుధవారం పాఠశాలలో శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిత్య అల్పహార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నిత్యం పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అల్పహారం అందజేయడం జరుగుతుంది. సర్పంచ్ అనుపాటి భారతి,ఉపసర్పంచ్ దేవరాజు, ఎస్ఎంసీ చైర్మన్ అండెం రాజిరెడ్డి, హెచ్ఎం దేవదాస్, నాయకులు బాపురెడ్డి విద్యార్థులకు తల్లిదండ్రులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో న్యూట్రిషన్ కిట్‌ల అందజేత

కోనరావు పేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాల్లో న్యూట్రిషన్ కిట్‌లను అందజేశారు. బుధ వారం ఐసీడీఎస్ ఆధ్వ ర్యంలో 11 ఏళ్ల నుంచి18 ఏళ్ల లోపు ఉన్న కిశోర బాలికలకు, దివ్యాంగులకు హెల్త్ న్యూట్రిషన్ కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కదిరే శ్రీనివాస్, ఇస్లావత్ రాములునాయక్, ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్, సూపర్‌వైజర్ రమాదేవి, రైతు వేధిక సమన్వయ కమిటీ మండలాధ్యక్షుడు ప్రతాపరెడ్డి, అంగన్‌వాడీ టీచర్‌లు అఖీల, విజయలు ఉన్నారు.

## ఎమ్మెల్సీ కవితపై చేస్తున్న నిరాదారమైన ఆరోపణలు అవాస్తవాలు

### - జిల్లా రైతుబంధు సభ్యులు మచ్చ రమేష్

చొప్పదండి,ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ కవితపై బిజేపి నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్త వాలని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జిల్లా రైతుబంధు సభ్యులు మచ్చ రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విదానాలను కేంద్రప్రభుత్వ వైఫల్యాలను కెసిఆర్ ఎత్తి చూపుతున్నందున కెసిఆర్‌బిడ్డ కవితపై నిరాదారమైన వార్తలు సృష్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బిజేపి కార్యకర్తలు హైద్రాబాద్‌లోలని కవిత ఇంటిపై దాడి చేయడం హేయమైనదని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ మొత్తం కవితకు అండగా ఉండి బిజేపి కార్యకర్తలను అడ్డుకుంటామని అన్నారు.కేసుల పేరుతో వేదించాలని చూస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### - లారీని ఢీకొని కెనాల్లోకి దూసుకెళ్ళిన డిసిఎం వ్యాన్

హుజూరాబాద్ రూరల్, ఆగష్టు 24, ప్రభాతవార్త :

హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి ఎస్సారెస్పీ కాలువ బ్రిడ్జి వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో డిసిఎం వ్యాన్ డ్రైవర్ మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జనగాం జిల్లా స్టేషన్ ఘణపూర్‌కు చెందిన సింగపురం లిటిల్ (29) డిసిఎం డ్రైవర్, పెయింటర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి హన్మకొండ నుంచి అరటికాయలను తీసుకురావడానికి ఎపి39టిఎఫ్ 3303 గల డిసిఎం వ్యాన్ నాందేడుకు బయల్దేరినట్లు తెలిపారు. హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి ఎస్సారెస్పీ కెనాల్ వద్ద కరీంనగర్ వైపు నుండి ఎదురుగా వస్తున్న టిఎస్02యూసి2261 నెంబర్ గల లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డిసిఎం వ్యాన్ అదుపు తప్పి ఎస్సారెస్పీ కాలువలోకి దూసుకెళ్ళినట్లు తెలిపారు. డిసిఎం వ్యాన్‌లో డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరు ఉండగా డ్రైవర్ లిటిల్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మరో ఇద్దరు సురక్షితంగా ప్రాణాలతో బయటపడినట్లు తెలిపారు. మృతుని తల్లి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## సంక్షేమపథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టిలోకి చేరికలు

### -చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్

గంగాధర,ప్రభాతవార్త...



తెలంగాణారాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలకు బిజేపి నాయకులు ఆకర్షితులై టిఆర్ఎస్‌పార్టిలోకి చేరుతున్నట్లు చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలో బుధవారం బిజేపి నాయకులు చేరినట్లు ప్రకటించారు. చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామానికి చెందిన బిజేపి పార్టి ఎంపిటిసి గొల్ల సునంద,గొల్ల ్లగట్టయ్యలు చేరగ బిజేపి మండల యువమోర్చ మండల ప్రధానాకార్యదర్శి కాయిత సాయిక్రిష్ణ, జిజేపి మండల కన్వినర్ మొగిలి సారయ్య సీనియర్ కార్యకర్తలు గొల్ల వెంకటనర్సు,జవ్వాజి శేఖర్,తదతరులు టిఆర్ఎస్‌పార్టిలో చేరారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంకు నిదర్శనం

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని పన్నూరు గ్రామ పరిధిలోని సెంటీనరీకాలనీలో గల ప్రధాన రోడ్డు వేంట ఉన్న వీధి లైట్లు అధికారుల నిర్లక్ష్యంతో వేలగడం లేదు. దీంతో నిత్యం రాత్రి రోడ్డు వేంట వివిధ పనుల నిమిత్తం నడిచే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా గతంతో కూడా ఇదే విధంగా ప్రధాన రోడ్డు వేంట లైట్లు వేలగలేదని, అప్పట్లో ఓ పత్రికలో కథనం రావడంతో స్పందించిన అధికారులు అప్పటికప్పుడు తూ తూ మంత్రంగా చర్యలు తీసుకున్నారని, మళ్ళీ ప్రసుత్తం అదే తంతుగా గత కొద్ది రోజులుగా రామగిరి మండలంలోని పన్నూరు గ్రామ పరిధిలోని సెంటీనరీకాలనీ ప్రధాన రోడ్డు వేంట ఉన్న వీధి లైట్లు విధ్యుత్ అధికారు నిర్లక్ష్యంతో వేలగడం లేదని వారి విధుల నిర్వహణలో నిర్లక్ష్యంకు ఇది నిదర్శనమని పలువురు ప్రజలు ఆరోపింస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిత్యం రాత్రి వేళ్లలో లైట్లు వేలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి ఆ దిశగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.!

# గ్రామాల అభివృద్ధి టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధి ఫలాలను అందరికీ అందించేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వెంకటేష్ నేత, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో 26లక్షల ఎంజీఎన్ఆర్ జీఎస్ నిధులతో నిర్మించనున్ననూతన కమిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక, ఎంపీపీ తానిపర్తి స్రవంతి, సర్పంచి



తంగేళ్ల స్వప్న కుమార్, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపి, విజయ భాస్కర్‌రెడ్డి, సర్పంచులు మాడ కొండల్ రెడ్డి, బూర్ల సింధూజ, ఐలయ్య యాదవ్, కోఆప్షన్ సభ్యుడు ఖలీల్ ఉపసర్పంచి కిష్టయ్య ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీఓ అనిల్ రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అమ్ముల శ్రీనివాస్, నాయకులు మోహన్‌రావు, మండిగ రాజనర్సయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ గణపతిరెడ్డి, అంబేడ్కర్ సంఘం నాయకులు కల్వల విజయ్ చందర్, కాంపెల్లి బాబు, కల్వల మల్లయ్య, న్యాతరి రామయ్య, కల్వల అంజయ్య, కాంపల్లి స్వామి, కాంపల్లి ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ రేవెల్లి కనకమ్మ, గ్రామపంచాయితీ కాంట్రాక్టర్ వాటర్ ప్లాంట్ దాత కాట నారాయణ తో పాటు మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్, వార్డు సభ్యులు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగా షెడ్డు నిర్మాణానికి భూమి పూజ

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*

అయిలాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అన్నారు.మండలంలోని అయిలాపూర్ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవరణలో 6లక్షల వేయంతో ఏర్పాటు చేయనున్న యోగా షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పూజ చేశారు.అలాగే కోరుట్ల వైద్యులు రేగండ రాజేష్ ప్రియంక,సర్పంచ్ రాధసంధయ్యలు ఏర్పాటు చేసిన వైకుంఠ రథాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట్లాడుతూ యోగా కేంద్రాన్ని గర్భిణిలు,స్త్రీలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. ప్రతిపక్షాలు చెప్పేవన్నీ అబద్దాలే.కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఎందుకు చేయడంలేదని ప్రశ్నించారు.అభివృద్ధి చేయడం ఓర్వలేక బట్ట కాల్చి మీద వేయడమే పనిగా పెట్టుకున్నారు.రైతులకు ఎ ప్రభుత్వమైనా చేసిందని ఎందుకు చేయాలేదని ప్రజలు నిలదీయాలని అన్నారు.ఎలక్షన్ ముందు తెరిచే పార్టీలు కాంగ్రెస్,బిజెపి పార్టీలు అని అన్నారు.వచ్చేనెల 10న జగిత్యాల జిల్లాలో సీఎం కెసీఅర్ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని నియోజకవర్గం నుంచి 30వేల మందిని తరలించాలని అన్నారు.ప్రజలను మభ్యపెట్టేందుకే కవిత ఇంటి ముందు ధర్నా చేశారన్నారు.కరోనా సమయంలో ఎక్కడ ఉన్నారు.నా కొడుకు సంజయ్ చేసిన గుర్తుకు రాలేదా అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,టీఅర్ఎస్ మండల,పట్టణ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్,అన్నం అనీల్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,ఎంపీటీసీలు గంగాధర్,పీఎసీఎస్ చైర్మెన్లులు నర్స రెడ్డి,సాయిరెడ్డి,సర్పంచులు ఎంపీటీసీలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరాచకాలు, నిర్భంధాలతో ఉద్యమాన్ని ఆణిచివేయలేరు

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*



రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం బిజెపి కార్యకర్తలను అక్రమంగా ఆరెస్ట్ చేయడం, ఆరాచకాలు, నిర్భంధాలు, భౌతిక దాడులకు దిగుతూ అవలంబిస్తున్న నియంతృత్వ ధోరణిని ఖండిస్తూ పట్టణంలోని ఖాదీ బండారులోని మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం బిజెపి శ్రేణులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం ముఖ్యమంత్రి కూతురు ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో స్పష్టమైన ఆధారాలతో బిజెపి పార్టీ ఋజువు చేస్తే చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం బిజెపి కార్యకర్తలను, నాయకులను నిర్భంధాల పేరుతో అక్రమ ఆరెస్ట్‌లకు ఆరాచకాలకు పాల్పడుతుందని, ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్సీ కవితను తక్షణమే సస్పెండ్ చేయాలని దర్యాప్తు సంస్థలకు సహకరించే విధంగా ఎమ్మెల్సీ కవిత సహకరించకుండా భౌతిక దాడులకు దిగడం సిగ్గుచేటని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్, బిజెవైం రాష్ట్రకార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, బిజెపి, బిజెవైం నాయకులు మిట్టపల్లి కుమార్, డా.యాదగిరి బాబు, సుంకెటి విజయ్, బొడ్ల నరేష్, కొల్లెపు శ్రీనివాస్, తోకల సత్యనారాయణ, బొడ్ల నాగేష్, మనోజ్, కలికోట శ్రీకాంత్, కుదుకుల రఘు, విజయ్, వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## బిట్టుపల్లి చెరువుకట్ట ఆక్రమణ..!

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



మంథని మండలం బిట్టుపల్లి చెరవుకట్ట ఆక్రమణకు గురవుతుంది. ఈ చెరువుకట్టపైన ఉన్న మట్టిని కొంతమంది జెసిబిల సహాయంతో తోలగించి ఆక్రమణకుగ గురిచేస్తున్నారు. కాగా భూకబ్జాదారులు చెరువులు, వాగులు తేడా లేకుండా కబ్జాకు గురిచేస్తున్నారు. బిట్టుపల్లి చెరువు కట్టపైన ఉన్న మట్టిని తొలగించటంతో కొద్దిపాటి వర్షానికి చెరువుకట్ట కొట్టుకపోయ ప్రమాదం ఉందని అదేవిధంగా వర్షాకాలంలో భారీ వర్షాలకు ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపైన రెవెన్యూ అధికారుల స్పందించి తగిన చర్యలు తీసుకుని చెరువుకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రశ్నించే గొంతును నొక్కడమేనా బిజెపి ప్రభుత్వం తీరు

**-బేషరతుగా ఎమ్మెల్సీ కవితకు క్షమాపణ చెప్పాల్సిందే**

**-టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పుల్ల జగన్‌గౌడ్**

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*



ప్రశ్నించే గొంతును నొక్కడం బిజెపి ప్రభుత్వం తీరు అని, బేషరతుగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బిజెపి ఎంపి క్షమాపణ చెప్పాలని టిఆర్ఎస్ నాయకులు పుల్ల జగన్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిజెపి నాయకులు నీచపు రాజకీయాలు మానుకోవాలన్నారు. ఎమ్మెల్సీ కవితపై చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తూ...గుజరాతిలో రేప్ చేసిన గ్యాంగ్‌ను ఎందుకు విడుదల చేశారాని నిలదీసి అడిగినందుకా...? అని ప్రశ్నించారు. 8సం.లుగా మీ పాలనలో నిరుద్యోగం పెరిగిందని, సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ గ్యాస్ పెట్రోల్, డిసెల్, నూనెలు, పప్పులు, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే ఇది కరెక్ట్ కాదు పేద ప్రజలను ఆదుకొండి అని ప్రశ్నించే వారందరిని ఈడి కుంభకోణాలు అని బెదిరిస్తూ మత, కుల రాజకీయాలు చేస్తూ ఆదాని, అంబానీలకు దాసులు అయిన బిజెపి నాయకులు ఇప్పటికైనా నీచ రాజకీయాలు మాని వెంటనే ఎమ్మెల్సీ కవితకు వెంటనే క్షమాపణ చెప్పాలని...లేకుంటే తెలంగాణ ప్రజలు మీకు తగిన బుద్ది చెబుతారు..ఖబడ్దార్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సొసైటి డైరెక్టర్ బొల్లె గంగనర్సయ్య, కట్కం బుచ్చిరెడ్డి, కొమ్ము రవీంధర్, పిడుగు శ్రీనివాస్‌రెడ్డి, తేలు రాజేశ్వర్, బెదుగం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు పేదలకు అందేలా అధికారులు కృషి చేయాలి

**- ఎంపీ వెంకటేష్ నేత,ఎమ్మెల్యే దాసరి**

*ఎలిగేడు,ప్రభాతవార్త :*




ఎలిగేడు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు అందేలా అధికారులు కృషి చేయాలని పెద్దపల్లి ఎంపీ వెంకటేష్‌నేత పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం ఎలిగేడు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ తానిపర్తి స్రవంతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వెంకటేష్‌నేత, దాసరి మనోహర్‌రెడ్డిలు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆ పథకాలు నిరుపేదలకు అందినప్పుడే ప్రజలు ఆర్ధికంగా ఎదుగుతారని వారు అన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి తీసుకోవాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. అనంతరం 12మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందించారు. మండలంలో జరిగిన అభివృద్ధిని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండల రేణుక, వైస్ ఎంపీపీ పుర వీరస్వామిగౌడ్, తహసీల్దార్ నాగరాజమ్మ, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, సర్పంచులు బూర్ల సింధూజ, మాడ కొండల్‌రెడ్డి, ఐలయ్య యాదవ్, వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు, ఎంపీఓ అనిల్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్ లతో పాటు అన్ని శాఖల అధికారులు ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపి, విజయ భాస్కర్‌రెడ్డి లతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన విద్యార్థులకు ఉపనయనం

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జగత్ మహా మునీశ్వర స్వామి ఆశ్రమంలో బుధవారం వేద పాఠశాల నూతన విద్యార్థులకు సామూహిక ఉపనయనము..అందించారు ఆశ్రమ పీఠాధిపతులు బసవత్తుల రాజమౌళీశ్వర స్వాముల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కమిటీ సభ్యులు ముల్కల్ల గోవర్ధన శాస్త్రీ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యాచారి, ఉపాధ్యాయులు బ్రహ్మ ములుకల్ల దేవేంద్రచారి, వేద పాఠశాల విద్యార్థుల కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డవ్యక్తి మృతి

*మంథని - ప్రభాతవార్త*



మంథనిపట్టణంలోని భగత్‌నగర్‌కు చెందిన మేదరి రాజేశం(46) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు, వివరాల్లోకి వెలితే ఆదివారం రాత్రి గోదావరిఖనిలోని కవితాథియేటర్ సమీపంలో నడుచుకుంటు వెలుతున్న రాజేశంను గుర్తు తెలియని వ్యక్తి మోటర్ సైకిల్ ఎపి15ఏ 4621 పైవచ్చి ఢీకొనగా తీవ్రంగా గాయపడ్డ రాజేశంను కరీంనగర్‌లోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి తరువాత గాంధీఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందాడు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుని కుటుంబాన్ని డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ పరామార్శించిగా, ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు ఫోన్‌లో పరామార్శించారు.

# అదనపు రేషన్‌బియ్యం కోటా అక్రమార్కులకు రాచబాట..!

**- పేదల బలహీనతలను ఆసరా చేసుకుని అక్రమదందా**
**- సరిహద్దులు దాటుతున్న సర్కారు బియ్యం**

మంథని రూరల్ - ప్రభాతవార్త

పేదల ప్రజల ఆకలి తీర్చటానికి గాను ఇటీవలి కాలంలో కరోనా నేపథ్యంలో ప్రజలుపడ్డ కష్టాలు అదేవిధంగా ఉపాధిలేక ఇబ్బందులు పడ్డ వారికి చేదోడుగా ఉండేవిదంగా కేంద్రం రేషన్‌బియ్యం అదనపు కోటాను ఇస్తుంటే అవి కొంతమంది రేషన్‌డీలర్లకు వరంగా మారుతుంది. రేషన్‌డీలర్లు అక్రమార్కులతో కుమ్మకై పేదల కడుపుకొడుతూ వారి బలహీనతలను ఆసరాగా చేసుకుని అక్రమరవాణాకు తెగబడుతున్నారు. దీనిలో భాగంగా మంథని మండలంలోని రేషన్ బియ్యాని అక్రమంగా కొంతమంది బినామి కాంట్రాక్టర్లు మరికొందరు కలిస డీలర్లతో కుమ్మకై కేవలం ఒక్క ఆగస్టునెల అదనపు రేషన్‌కోటాలో దాదాపు 15లారీల రేషన్‌బియ్యాన్ని సరిహద్దులు దాటించినట్లు సమాచారం. మంథని నుండి ఏస్థాయిలో అక్రమ రవాణా జరుగుతుందో దీనిని బట్టి తెలుస్తుంది. గతంలో ఒకసారి సివిల్ సప్లై 6ఏ కేసుతో పాటు420సెక్షన్ నమోదైన వ్యక్తి కనుసన్నల్లో మంథని ప్రాంతంలో రేషన్‌బియ్యం దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. అక్రమంగా బియ్యం రవాణా చేసేవారు గ్రామాల్లో తమ ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని రేషన్‌షాపునుండి బియ్యం తీసుకున్న వారినుండి కొనుగోలు చేసి అక్రమరవాణా చేసే వ్యాపారస్తులకు విక్రయిస్తుంటారు కాగా మరోవైపు గ్రామాల్లోని డీలర్లు వారివద్దకు వచ్చే కార్డు దారులకు కిలోకు రూ. 8నుండి రూ.9 వరకు డబ్బుల రూపంలో ఇవ్వటం లేదా నిత్యవసర ఇదిలా ఉండగా పోలీసులు, సివిల్ సప్లై అధికారులు దాడులు చేసి పట్టుకున్న రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు బహిరంగ వేలంలో కొనుగోలు చేసి సివిల్ సప్లై అధికారులు ఇచ్చే అనుమతి పత్రాలు వేబిల్లుల ద్వార రేషన్ బియ్యాన్ని దర్జాగా రవాణా చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల మంథని పట్టణంలోని శ్రీపాద కాలనిలో పట్టుపడ్డ 30కి ్వంటాళ్ల రేషన్‌బియ్యం కేసుతో బియ్యం స ్మగ్లర్‌లో భయాందోళనలు నెలకొన్నట్లు తెలుస్తుంది. మంథని సివిల్ సప్లైగోదాం నుండి స్టేజీ2 రవాణా కాంట్రాక్టర్ పేరిట ఉన్న ఎపి20వి 8469 నంబర్‌గల లారీ శ్రీపాదకాలనిలో పోలీసులకు పట్టుబడగా అది స్టేజి2 కాంట్రాక్టర్‌కు సంబంధం లేనట్టుగా ప్రయత్నాలు సాగుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి మంథని నుండి జరుగుతున్న అక్రమ రేషన్‌బియ్యం దందాపైన దృష్టిసారించి అక్రమార్కులపైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్రంలో టిఆర్ఎస్ బిజెపి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారు

**- సమస్యలను పక్కదారిపట్టించే చర్యలను బయటపెడుతాం**
**- ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త

తెలంగాణలో రాష్ట్రంలో టిఆర్ఎస్ బిజెపి పార్టీలు రెండు ప్రజల సమస్యలను పక్కదారిపట్టించే విధంగా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని వీటిని ప్రజల ముందు బహిర్గతం చేసేవిధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పనిచేస్తారని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం మంథనిలోని ఆయన నివాసంలో 'ప్రభాతవార్త' తో మాట్లాడారు. రాష్ట్రప్రజలు ఎన్నో సమస్యలతో సతమత మవుతుంటే వాటిని పక్కదారి పట్టించే విధంగా టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఉత్తుత్తి కొట్లాటలు పెట్టుకుంటున్నారని దీనిలో భాగంగానే బిజెపి పాదయాత్రను అడ్డుకోవటం రాజాసింగ్ వ్యవహారం మొదలైనవి ఉన్నాయని ఆయన అన్నారు. అంతర్గతంగా బిజెపితో టిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను రాష్ట్రంలో చేస్తున్నారని మునుగోడు ఉప ఎన్నికల నేపత్యంలో మరింత ఎక్కువైయ్యాయని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియంతృత్వపు పోకడలను ఎప్పటి కప్పుడు ప్రజల ముందు ఉంచటానికి కాంగ్రెస్ పార్టీ తనవంతుగా కృషిచే స్తుందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీవిజయం సాధించటానికి గాను ప్రియాంకాగాంధీ నేతృత్వంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారని ఆయన తెలిపారు. కెసి వేణుగోపాల్, మాణికం ఠాకూర్



సమక్షంలో నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకుల అందరి అభిప్రాయాల మేరకు అభ్యర్థి ఎని ్నక జరుగు తుందని దీనికోసం నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకుల సూచనలు, సలహాలను పారీ ్ట తీసు కుంటు ందన్నారు. మునుగోడు ప్రజలు కాంగ్రెస్ పార్టీవైపు ఉన్నారని బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు డబ్బుల ఎరచూపి వారిని మార్చా లనుకున్నను ప్రజలు మారరని మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ప్రియాంకాగాంధీ ధీమా వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రియాంకాగాంధీ సభ ఏరా ్పటుకు కాంగ్రెస్ పార్టీ సమాయాత్తం అవుతుందన్నారు.

# సాయిబాబా ఆలయంలో నూతన భోజనశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని సాయిబాబా ఆలయంలో నూతన భోజనశాలను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బుధవారం ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యే బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా మహాజన్ భూమయ్య-గంగుబాయి దంపతుల జ్ఞాపకార్థం కుమారుడైన మహాజన్ నర్సింలు ఇట్టి భోజనశాల నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాజన్ నర్సింలు ఆలయానికి వారి తల్లిదం డ్రుల జ్ఞాపకార్థం వారి పేరు మీద ఆలయంలో భోజనశాల నిర్మించడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన్ నర్సింలు, లవ్‌కుమార్, శివకుమార్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్ పురుషోత్తం, వనజ శ్రీనివాస్‌గౌడ్, కో ఆప్షన్ గంగాధర్, మాడిశెట్టి ప్రభాకర్, దొంతుల రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్, బిజెపిలు ప్రణాళికతో ఆడుతున్న డ్రామా

**నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి**

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు పక్కా ప్రణాళిక ప్రకారమే డ్రామాలు ఆడుతున్నాయని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ఆరోపించారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ . ఎమ్మెల్యే రాజాసింగ్ మత విద్వేశాలను రెచ్చగొడితే రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించి జైలుకు వెళ్లకుండా బెయిల్ దొరికే విధంగా పథకం అమలు చేసిందన్నారు. అనుచరులతో రాళ్లు రువ్వించుకుని పాదయాత్రలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడే పరిస్థితులు కల్పించి పోలీసులతో భగ్నం అయ్యేట్లు ముందే స్కెచ్ వేసి డ్రామా రక్తికట్టిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ కవిత మీద వచ్చి అక్రమ మద్యం ఆరోపణలపై బిజెపికి చిత్తశుద్ధి ఉంటే దర్యాప్తు వేగవంతం చేసి చర్య తీసుకోవాలని కానీ కవిత ఇళ్లు ముట్టడి చేపట్టడం, బండి సంజయ్ ఇళ్లు టిఆర్ఎస్ చేపట్టడం అంతా పథకంలో భాగమేనని స్పష్టమవుతోందన్నారు. సమావేశంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజొద్దీన్, సమద్ నవాబ్, శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, అఖిల్, కొరివి అరుణ్ కుమార్, ముక్క భాస్కర్, దన్నా సింగ్, పోరండ్ల రమేశ్, కుర్ర పోచయ్య, దీకొండ శేఖర్, చాంద్ పాషా, షబానా, రామిడి తిరుపతి, అనిల్ కుమార్, ఎజ్రా, శెషెన్నా, ఎండి నదీం, నాగుల సతీష్, సుంకరి గణపతి, జాఫర్, రాజ్ కుమార్, జీలకర్ర రమేశ్, మహేశ్, భూపతి, హనీఫ్, తదితరులున్నారు.

# తెరాస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది

**- బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**

వేములవాడ, ప్రభాతవార్త :



తెరాస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్స్‌లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో కేటిఆర్ నియంతగా వ్యవహరిస్తున్నాడని, సెస్ ఎన్నికలపై కోర్టు తీర్పు కేటిఆర్‌కు చెంప పెట్టులాంటిదన్నారు. ఎన్నికలు నిర్వహించకుండా సెస్ డైరెక్టర్లను, సెస్ చైర్మన్‌ను ఎలా నామినేటెడ్ చేస్తారని ప్రశ్నించారు. అవకాశం దొరికితే కేసీఆర్ ఎమ్మెల్యేలను కూడా నామినేటెడ్ చేస్తాడని, కేసీఆర్‌కు ప్రజాస్వామ్యంపై ఇసుమంతైనా గౌరవం లేదని అన్నారు. తెరాస పతనం సెస్ ఎన్నికలతోనే ప్రారంభం అవుతుందన్నారు. బిజెపి నాయకులు ఏనుగుల కనకయ్య హైకోర్టులో అప్పీల్ చేయడం తదనంతరం హైకోర్టు తీర్పునివ్వడం, నవంబర్‌లో ఎన్నికలు జరపాలని కోర్టు తీర్పునివ్వడం రైతుల విజయంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల కనకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, ఎంపీపీ బండ మల్లేశం, వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, సంటి మహేష్, కోల కృష్ణ, చెట్టిపల్లి రవికిశోర్, శాంతి, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య

రామడుగు, ప్రభాతవార్త:



మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన యువకుడు ప్రభుత్వ పాఠశాలలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆ గ్రామంలో విషాదం నింపింది. స్థానిక ఎస్ఐ అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎగోల్లా తిరుపతి(29) పక్క గ్రామంలోని పిఎస్ఆర్ గ్రానైట్ కంపెనీలో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవిస్తున్నాడు. తిరుపతిపై గత నాలుగు రోజుల క్రితం ఇదే పోలీస్ స్టేషన్‌లో ఎగోల్లా రేణుక అనే మహిళ ఫిర్యాదు చేసిందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎగొల్లా కొమురయ్య, ఎగొల్ల రాజు, ఎగొల్ల సాయి, ఎగొల్ల అనిత, ఎగొల్ల రేణుక వీరందరూ తిరుపతిని మానసికంగా సూటిపోటి మాటలతో వేధించడం వలనే అర్ధరాత్రి ప్రభుత్వ పాఠశాలలోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి అంజయ్య ఫిర్యాదు చేసాడని , కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజయ్య తెలిపారు.

# రైతులు పత్తి, వరి పంటలలో జాగ్రత్తలు పాటించాలి

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండల క్షేత్రస్థాయిలో పంట విస్తీర్ణాన్ని పరిశీలించడానికి గ్రామాలలో పర్యటించిన మండల వ్యవసాయ అధికారి జి.వెంకటేష్ మాట్లాడుతూ ఈ సీజన్‌లో వరి పంటలో మొక్కలు ఎదుగుదల లేకుండా, ఎర్రగాగిడస బారిపోవడం, కొన్ని చోట్ల గమనించడం జరిగింది. దీని నివారణకు రైతులు పొలానికి ఆరుతడులు పెడుతూ ఎకరానికి 25 కిలోల యూరియా బురదపదనలో కలిపి చల్లుకోవాలని మంకోజెబ్ కార్బెండింజంలం మిశ్రమం ఎకరానికి అరకిలో కలిపి చల్లుకోవడం వల్ల మొక్కల్లో ఎదుగుదలను గమనించవచ్చని రైతులకు సూచించారు. రైతులు గమనించాలని పంటల విషయంలో రైతులకు ఏవైనా అనుమానాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.

# మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని వినతి

రామడుగు, ప్రభాతవార్త:



వ్యాపార వాణిజ్యపరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన గోపాల్ రావుపేట గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ తెలంగాణ జనసత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముదుగంటి సుధాకర్‌రెడ్డి బుధవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న మండలాల ప్రతిపాదనలో గోపాల్‌రావు పేట గ్రామం చేర్చకపోవడం పట్ల ఇక్కడి ప్రజలు అసంతృప్తికి గురయ్యారని, ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలుగా చొరవ తీసుకుని రామచంద్రాపూర్, గుండి గోపాల్‌రావుపేట, లక్ష్మీపూర్, వెంకట్రావ్‌పల్లి, సర్వారెడ్డిపల్లి, ముప్పిడిపల్లి గ్రామాలను కలిపి మండలంగా ఏర్పాటు చేస్తే ప్రజలు హర్షం వ్యక్తం చేస్తారని ఆ వినతి పత్రంలో కోరారు.

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు ఎమె మ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బుధవారం భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ శివారులోని కోనరావుపేట్, రామారావుపల్లె గ్రామాల మధ్య ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్‌కు భూమిపూజ చేశారు. అలాగే పట్టణంలోని మహదేవస్వామి ఆలయ సమీపంలో టెంపుల్ కమాన నిర్మాణం కోసం భూమిపూజ చేపట్టారు. అనంతరం కోరుట్ల బస్ డిపోకు కొత్తగా వచ్చిన డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మీ ఎమె మ్మెల్యే విద్యాసాగర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార ్యక్రమాల్లో టీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మండలాధ్యక్షులు దారిశెట్టి రాజేష్, ఎంపీపీ తోట నారాయణ, మారు సాయిరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మెన్ బోయినిపల్లి చంద్రశేఖర్‌రావు, స్థానిక సర్పంచ్‌లు కోరేపు శ్యామలమురళిలతో పాటూ ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## సంజయ్ అరెస్టుకు నిరసనగా బీజేపీ మౌనదీక్ష



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ అక్రమ అరెస్టును నిరసిస్తూ స్థానిక పాత మున్సిపల్ ముందు కోరుట్ల పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న అక్రమ రజకార్లా పాలన ప్రజాస్వామ్యం సచ్చిపోయిందని, ఈ ప్రభుత్వం వారి మంత్రులు, తెరాసా నాయకులు చేస్తున్న అక్రమాలను, బయటపెట్టి వారిని ప్రశ్నిస్తే మా గొంతులు నొక్కి దుర్మార్గంగా లాఠీలతో కొట్టించి అక్రమంగా కేసులు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార ్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, పంచిరి విజయ్, సుదర్శన్, రాజ్‌కుమార్, నరేష్, యూసుఫ్‌నగర్ సర్పంచ్ గుగ్గిళ్ల తుక్కారాం, నాయకులు బింగి వెంకటేష్, సోరుపాక రమేష్, మహిపాల్, మాసం ప్రసాద్, శ్రీనివాస్, సాయిచంద్, నరేందర్, రంజిత్, రాజేందర్, అక్మల్, మహేష్, సాగర్, రాజు, నరేష్, శ్రీనివాస్, నవీన్, రమణ, రిషి తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌లో చేరిన బిజేపి ఎంపిటిసి

చొప్పదండి ప్రభాతవార్త:

తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి బిజెపి పార్టీని విడి టిఆర్ఎస్‌పార్టీలోకి చేరారు. ఈ మేరకు ఆర్నకొండ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్యలు బిజేపి పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కాయిత సాయిక్రిష్ణ, బిజెపి యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి మొగిలి సారయ్య, బిజెపి మాజీ అసెంబ్లి కన్వీనర్, బిజెపి సీనియర్ కార్యకర్తలు గొల్ల వెంకటనర్సు, జవ్వాజి శేఖర్, తదితరులు టిఆర్ఎస్ పార్టీలో చేరగా వారిని కూడా ఖండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



ఎబివిపి చొప్పదండి శాఖ ఆదర్శ కళాశాల కమిటి ఆద్వర్యంలో హరి శివరాం రాజ్ గురు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల అద్యక్షులు పొన్నాల అభినయ్,

# జగిత్యాల జిల్లా సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షురాలుగా పి వర్ణ

జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:

జగిత్యాల జిల్లా సమాఖ్య కార్యాలయ 7వ సర్వసభ సమావేశం జరిగింది ఈ సర్వసభ సమావేశానికి డిఆర్‌డివో వినోద్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లా సమాఖ్య గత ఆర్థిక సంవత్సరం బ్యాంక్ లింకేజి రుణాలు పంపిణీ, చెల్లింపులో ఉత్తమ ప్రతిభకు గాను రాష్ట్ర స్థాయిలో పంచాయితి రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా అవార్డ్ తీసుకోవడం జరిగిందన్నారు. 2020-21 సంవత్సరంలో కోరుట్ల మండలం, తకల్లపల్లి గ్రామం, జగిత్యాల మండలం, కల్లెడ గ్రామంలో కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 2021-22 సంవత్సరంలో మెట్‌పల్లి, పెగడపల్లి, ధర్మపురి మండలాల్లో సిఎచ్‌సి కేంద్రాలు ఏర్పాటు చేయుటకు ప్రణాళిక



వేయగా రూ 15.80 రూపాయలు మంజూరు అయ్యాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా సమాఖ్య వార్షిక నివేదికను డిఆర్‌డివో వినోద్ విడుదల చేసి కార్యవర్గ సభ్యులకు అందజేశారు. అడిషనల్ డిఆర్‌డివో సుదీర్ మాట్లాడుతూ సహజ బ్రాండ్ ద్వారా జగిత్యాల జిల్లా మహిళలు ప్రతి సంవత్సరం 50,95,756 రూపాయలు టర్నోవర్ సాధించారని తెలిపారు. గత సంవత్సరనకు సంబందించి పాలకవర్గ సభ్యులుగా సేవలు అందించిన ఆర్ రమ్య, బి సౌందర్య, ఎల్ అనిత, జె శ్రీలత, సరోజ లను ప్రత్యేకంగా కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ సమావేశంలో ఈ సంవత్సరమునకు గాను కార్యవర్గ సభ్యులు అందరు కలిసి అధ్యక్షురాలుగా పి వర్ణ కథలాపూర్, ఉపాద్యాక్షురాలుగా బి వనిత గొల్లపెల్లి, కార్యదర్శిగా జె సరిత బుగ్గారం, సహాయ కార్యదర్శి ఎస్ మాలతి మేడిపల్లి, కోశాదికారి ఎమ్‌డి ముంతాజ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం (ఐబి, బిఎల్) మానిక్‌రెడ్డి, డిపిఎం (ఎన్‌ఎఫ్) మల్లెషం, డిపిఎం(ఫార్మ్)ఎస్ వెంకటేష్,



డిపిఎం (ఎస్ఎస్) వనజ, ఎపిఎం (ఐబి)ఎస్(ఆర్ఎమ్), ఎమ్‌జిఎన్‌ఎఫ్ నవ్య, జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్ సిద్దికి పాల్గొనడం జరిగింది.

## తహశీల్దార్ కార్యాలయంలో సేవలు మృగ్యం

### వీఆర్‌ఏల సమ్మెతో వెల వెల బోతున్న ఆఫీసు ఇబ్బందులు పడుతున్నామంటున్న తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్

చిగురుమామిడి, ప్రభాతవార్త





చిగురుమామిడి మండల తహశీల్దార్ కార్యాలయంలో తగినంత సిబ్బంది లేకపోవడం, ఖాళీలు భర్తీ కాకపోవడం, వీఆర్‌ఏల సమ్మె మరొక వైపు వెరసి కార్యాలయంలో సేవలు మృగ్యం అని మండల ప్రజలు అంటున్నారు. ఇప్పటికే పలు శాఖపర ఖాళీలు భర్తీ కాకపోవడం వలన పూర్తి స్థాయిలో సేవల్ని అందించలేకపోతున్నట్లు అధికారులు అంటున్నారు. జూనియర్ అసిస్టెంట్, రెవెన్యు ఆర్ఐ ఖాళీతో బాటు ముగ్గురు అటెండర్ల ఖాళీల్లో ఒకరు సెలవుపై వెళ్ళడం వలన మరో రెండు ఖాళీలు ఉన్నట్లు తెలుస్తుంది. ఇక సీనియర్ అసిస్టెంటే ఇంచార్జీ రెవెన్యు ఆర్ఐగా కొనసాగుతున్నారు. దీనికి తోడు వీఆర్‌ఏల నిరవధిక సమ్మె వలన కార్యాలయంలో పలు సేవలకు అంతరాయం ఏర్పడుతుంది. నిత్యం తాళాలు తీసుకోవడం, కార్యాలయం శుభ్రం చేయించుకోవడం, త్రాగునీరు తెప్పించుకోవడం వంటి పనులు వ్యక్తిగతంగా చేసుకోవల్సి వస్తుందని తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్ అంటున్నారు. కార్యాలయ నిత్య పనులతో బాటుగా ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా హాజరు కావడం, ఆఫీస్ సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోవడం వలన మరింతగా ఇబ్బంది పడవల్సి వస్తుంది అని తహశీల్దార్ అంటున్నారు. కేవలం ఒక్క ధరణి రిజిస్ట్రేషన్ల పనుల తప్ప మిగిలిన పనులు అంతంత మాత్రంగానే జరుగుతున్నట్లు సమాచారం. ఇలా ఖాళీలు భర్తీ కాకపోవడం వలన శాఖపర పనులు జాప్యం అవుతున్నాయని, విద్యార్థులకు కావల్సిన సర్టిఫికేట్లు కూడా సకాలంలో అందడం లేదని విద్యార్థులు ప్రభాతవార్తతో అంటున్నారు. రెవెన్యు శాఖలో ఉన్న ఖాళీలను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని చిగురుమామిడి మండల ప్రజలు కోరుతున్నారు.

## హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్‌ని పరామర్శించిన డా.కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ తండ్రి మల్లయ్య మరణించగా వారిని పరామర్శించిన కరీంనగర్ జిల్లా కాంగ్రేస్ కమిటీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ వేములవాడ నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ అది శ్రీనివాస్, శంకరపట్నం మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం

రాయికల్, ప్రభాతవార్త



ఎమె మ్మెల్సీ కల్వకుంట్ల కవిత, సీయం కేసీఆర్ కుటుంబం పైన నిరాధార ఆరోపణలకు నిరసనగా తెలంగాణ జాగృతి యూత్ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో రామాజీపేట్ గ్రామంలో దేశ ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి అనుకూలంగా లేని పార్టీలపైన ఈడీ దాడులను నిర్వహిస్తూ ప్రతిపదాల గొంతు బీజేపీ నొక్కుతుందన్నారు. ఈడీ సంస్థను మోదీ తన జేబు సంస్థగా మార్చేశారన్నారు. కేసీఆర్‌కు దేశ వ్యాప్తంగా వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తెరాసా పార్టీపైనా కేసీఆర్ కుటుంబం పైనా ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మ గంగాధర్, రంజిత్, సల్మాన్, ప్రశాంత్, హరీష్‌రావు, రాజు, లక్ష్మణ్‌రావు, రవి, విజయ్, రాజు, గోపాల్, శ్రీకాంత్, కిట్టు, రంజిత్, శేఖర్, జలేందర్, రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు పథకాలు చేరాలి

### - ఎంపిపి చిలుక రవీందర్

చొప్పదండి ప్రభాతవార్త:




ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరేలా ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని ఎంపిపి చిలుక రవీందర్ సూచించారు. మండలప్రజా పరిషత్ ఆవరణలోని డా.బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి అద్యక్షతన వహించిన ఎంపిపి చిలుక రవీందర్ మాట్లాడుతూ నూతన పెన్షన్ల లబ్ధిదారుల ఎంపిక ఇంటింటికి నల్లా సరైనా ఓల్టేజితో ఇంటికి వ్యవసాయానికి విద్యుత్ సరఫరా జరగకపోతే యాంత్రాంగం విఫలమైనట్లుగాబావించవల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా చొప్పదండి మండలానికి ఉత్తమ మండలంగా ప్రభుత్వ ఆవార్డులు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు కృషి చేసిన ప్రభుత్వ ఆధికారులు, ప్రజా ప్రతినిదులు, పత్రికా విలేకరుల సామాజిక కార్యకర్తలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పురోగతిలో ఉన్న ప్రభుత్వ నిర్మాణాలు పూర్తి చేయించి భవనాలు, ఆయన ఇంజనీరింగ్ అధికారులను కోరారు. జడ్పీటీసీ మాచర్ల సౌజన్య, ఇంచార్జీ ఎంపడిఒ శ్రీనివాస్ రెడ్డి, అంగన్‌వాడి ప్రాజేక్టు అధికారి కస్తూరి, ఎంపిఒ రాజగోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు అప్పిడి సౌజన్య శ్యాం సుందర్ రెడ్డి, లింగంపల్లి లావణ్య, కొత్తపల్లి రామకృష్ణ, చిలుక లింగయ్య, వెల్మ నాగిరెడ్డి, ఎంపిటిసి లు గోపు మంగమ్మ, నరేందర్ రెడ్డి, కట్టెకొల తార లక్ష్మణ్, కుకట్ల తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు పాషా, రహ్మాన్, పలువురు మండల అధికారులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన జడ్పిటిసి రామ్ మోహన్ రావు

మల్యాల, (ప్రభాత వార్త):



మల్యాల మండలం ముత్యంపేట, గుడిపేట, రాంపూర్ గ్రామాలలో జిల్లా పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను బుధవారం సాయంత్రం మల్యాల జడ్పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆయా గ్రామాలలో రూ. 1.50 వేల వ్యయంతో ప్రజలకు సౌకర్యవంతంగా, హైమాస్ట్ వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, గుడిపేట సర్పంచ్ గొట్టె రాంపూర్ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, మల్యాల ఎంపిటిసి రాచర్ల రమేష్, కొండగట్టు ఆలయ డైరెక్టర్ జున్ను సురేందర్, నాయకులు కోటేశ్వర్ రావు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు ఢీకొని దంపతులకు తీవ్ర గాయాలు

మల్యాల, (ప్రభాత వార్త):



మల్యాల నుండి పెగడపల్లి వెళ్ళే దారిలో బైపాస్ మూల వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటర్ సైకిల్‌పై వస్తున్న దంపతులిద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు విద్యార్థులను దింపి తిరిగి జగిత్యాల వైపు వెళ్తుండగా ఎదురుగా మోటార్ సైకిల్‌ను ఢీకొట్టడంతో ధర్మారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బాలు నాయక్ భుజం విరిగి తీవ్రంగా గాయపడగా, ఈ సంఘటనలో బైక్‌పై ఉన్న తన భార్య నీలమ్మ కూడా గాయాలు అయ్యాయి. వీరిని స్థానికులు జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. మల్యాల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## లాఠీఛార్జిలో గాయపడ్డ రాజేందర్‌కు నాయకుల పరామర్శ

మైటీంక్లయిన్‌కాలనీ, (ప్రభాతవార్త):



ఎన్టీపీసీ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు ఒప్పందాలను అమలు చేయాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న క్రమంలో సిఐఎస్ఎఫ్ సిబ్బంది జరిపిన లాఠీఛార్జిలో గాయపడిన టైంటిం క్లయిన్ కాలనీకి చెందిన ఈసంపల్లి రాజేందర్‌ను కాలనీ బిజెపి, కాంగ్రెస్, ఎంఆర్‌పిఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఎన్టీపీసీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సిఐఎస్ఎఫ్ సిబ్బందితో కార్మికులపై యాజమాన్యం లాఠీఛార్జి చేయించడం సిగ్గు చేటని, ఎన్టీపీసీ ఇప్పటికైనా జరిగిన సంఘటనపై సిఐఎస్ఎఫ్ జవాన్లపై, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో మూకిరి రాజు, గుండేటి రాజేష్, చొప్పదండి దుర్గాప్రసాద్, చాట్ల సదానందం, ఆకుల శశి, అనుమ రాములు, మరేపల్లి శ్రీను, చక్రపాణి, గుండ్రాతి మల్లయ్య, అవినాష్ తదితరులున్నారు.

## మాజీ మేయర్ రవీందర్‌సింగ్ అరెస్ట్

కరీంనగర్ క్రైం, (ప్రభాతవార్త):

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడినట్లు రవీందర్‌సింగ్‌పై కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఆయనకు కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు 41ఎ సీఆర్‌పిసి నోటీసులు అందజేసి అరెస్టు చేసిన అనంతరం స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు. ఎమ్మెల్సీ ఎన్నిక సమయంలో అభ్యర్థిగా పోటీ చేసిన రవీందర్‌సింగ్ ప్రచారంలో భాగంగా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ వాఖ్యలు చేశారని పోలీసులు కేసు నమోదు చేశారు. తన ప్రత్యర్థుల వద్ద లక్ష తీసుకుని తనకు మాత్రం ఒక్క రూపాయి ఇచ్చి ఓటు వేయండని రవీందర్‌సింగ్ చేసిన వాఖ్యలపై ఐపిసి 171ఈ, 188, 505, 505 (2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎమ్మెల్సీ పోలింగ్ రోజు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా టపాకాయలు కాల్చారన్న మరో కేసు కూడా నమోదు చేశారు. ఈ రెండు కేసుల్లో పోలీసులు నోటీసులు జారీ చేసి కేసు నమోదు చేయగా సొంతపూచీకత్తుపై స్టేషన్ బెయిల్‌పై విడుదలైనట్లు రవీందర్‌సింగ్ తెలిపారు.

## శ్రీ వీరభద్రస్వామి దేవాలయానికి శంఖుస్థాపన చేసిన చైర్మన్ మల్లేశం యాదవ్

ఓదెల, (ప్రభాత వార్త):



ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవాలయంలో నూతనంగా శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం నిర్మాణానికి బుధవారం ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఈవో సదయ్య, ఆలయ నిర్మాణం దాత ప్రభావతి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... శ్రీ వీరభద్రస్వామి దేవాలయం నిర్మించుటకు ముందుకు వచ్చిన ఆకినపల్లి ప్రభావతి వారి కుమారుడు చంద్రశేఖర్ కోడలు శ్రీజకు ధన్యవాదములు తెలిపారు. ఇంకా ఎవరైనా ఆలయ అభివృద్ధికి కృషి చేసే దాతలు ఉంటే మమ్మల్ని సంప్రదించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్తలు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్, కనికిరెడ్డి సతీష్, కర్రె కుమారస్వామి, బత్తుల రమేష్, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమార స్వామి, ఆలయ అర్చకులు డి. వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయడం

### - సిపిఐ ఓదెల మండల కార్యదర్శి స్వామి పిలుపు

ఓదెల, (ప్రభాత వార్త):



ఈనెల 26న పెద్దపల్లిలో నిర్వహించే సిపిఐ పెద్దపల్లి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ ఓదెల మండల కార్యదర్శి కొడం స్వామి, సహాయ కార్యదర్శి ఆర్ల శ్రీనివాస్ రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం స్వామి మాట్లాడుతూ... జిల్లాలో పేరుకపోయిన సమస్యలపై చర్చించి, ఓదెల మండలంలోని ప్రజా సమస్యలపై పోరాటాలకు రూపకల్పన చేసి భవిష్యత్తు పోరాటాలు పార్టీ నిర్మాణానికై మహాసభలు వేదిక కానున్నాయని ఈనెల 26న జరిగే మహాసభలకు మండలంలోని పార్టీ నాయకులు హాజరై జయప్రదం చేయాలని స్వామి పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే ఈటల తండ్రి మల్లయ్య పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన ఐలయ్య యాదవ్

ఓదెల, (ప్రభాత వార్త):



హుజు రాబాద్ నియో జకవర్గం కమలాపూర్‌లో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తండ్రి ఈటల మల్లయ్య మరణించగా వారి పార్థీవ దేహానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, సింగిల్ డైరెక్టర్ కాంతాల సమ్మిరెడ్డి తదితరులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రాజన్న హుండీ ఆదాయం కోటి 49 లక్షలు

వేములవాడ, (ప్రభాతవార్త):



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల హుండీ ఆదాయం కోటి 49 లక్షలు సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గత 13 రోజులుగా స్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల హుండీలను బుధవారం లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు రూపేణా ఒక కోటి 49 లక్షల 31 వేల 264 రూపాయలు, 305 గ్రాముల 200 మిల్లీ గ్రాముల బంగారం, 11 కిలోల 200 గ్రాముల వెండి ఆదాయంగా సమకూరింది. ఇదిలా ఉండగా స్వామివారి హుండీలో ఓ అజ్ఞాత భక్తుడు 10 లక్షల రూపాయలు వేసినట్లు అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపును ఆలయ ఈవో ఎల్.రమాదేవి పర్యవేక్షించగా, ఏఈవోలు సంకెపల్లి హరికిషన్, బి.శ్రీనివాస్, ప్రతాప నవీన్, జయకుమారి, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, నటరాజ్, రాధా, తిరుపతిరావు, గోలి శ్రీనివాస్, లక్ష్మణరావు, అరుణ్‌కుమార్, ఏఈ రాంకిషన్‌రావు, ఎడ్ల శివసాయి, అడ్వైజర్ ఆగంరావు, ఇంచార్జి, అకౌంట్ సూపరిండెంట్ ఇంచార్జి వెల్లి సంతోష్, క్యాషియర్ రాజేందర్, అకౌంటెంట్ ఒన్నారం భాస్కర్ పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లను ఇవ్వాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

తిమ్మాపూర్, (ప్రభాతవార్త):



అర్హులైన నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూం ఇళ్లను అందించాలని తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో తిమ్మాపూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం అర్హులైన ప్రతి పేదవారికి డబుల్ బెడ్ రూం ఇళ్లను ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచి గద్దెనెక్కిన తరువాత మాట తప్పిందని ఎద్దేవ చేశారు. తిమ్మాపూర్ మండలంలో డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన నిరుపేదలకు ఇవ్వకుండా ఎమ్మెల్యే అనుచరులకు ఇచ్చారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. అనంతరం రాజీవ్ రహదారిపై కాంగ్రెస్ నాయకులు ధర్నా చేశారు. దీంతో వాహనాలు, బస్సులు రాకపోకలు కొద్దిసేపు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న ఎల్ఎండీ ఎస్సై ప్రమోద్‌రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు నచ్చ చెప్పడంతో ధర్నా విరమించారు. రాకపోకలకు అంతరాయం కలగకుండా పోలీసులు వాహనాలను పంపించారు. తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, ఎల్కపల్లి సంపత్, సమద్, ఎస్‌గౌడ్, గోపు మాల్లారెడ్డి, గడ్డం శ్రీకాంత్‌గౌడ్, ఎలుకపల్లి రాజు, మీడియా ఇంచార్జి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమ్మెకు టీఎస్‌బిటిఎఫ్ సంఘీభావం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండల వీఆర్ఏ జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వీఆర్ఏల సమ్మె 31వ రోజుకు చేరుకుంది. గత నెల రోజులుగా వీఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మెకు టిఎస్‌బిటిఎఫ్ (తెలంగాణ స్టేట్ బహుజన టీచర్స్ ఫెడరేషన్) అధ్యక్షులు రాంరాజయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకనైనా ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే స్పందించి గతంలో ఇచ్చిన హామీలైన పేస్కేల్ జీవో, అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతులు, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు, ఉద్యోగ భద్రత, సర్వీస్ రూల్స్ వర్తింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసి కోచైర్మన్ పంజాల జనార్దన్, ప్రధాన కార్యదర్శులు భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారులు దర్శల మధుకర్, కోడం పోచమ్మ, సమన్వయకర్తలు భోగం విష్ణువర్ధన్, చదువు విక్రమ్‌రెడ్డి, కనుమల్ల మల్లయ్య, ధార కౌసల్య, ఎమ్‌డి సర్వర్, మాదాసు రమ, గూడెపు కవిత, నేరెళ్ల అనూష, వల్లపల్లి కనుకయ్య, గుత్తికొండ లింగయ్య, మైలగాని సారయ్య, గుత్తికొండ సంపత్, మీనుగు సదానందం, చింత కొమురయ్య, కర్నె రమేష్, చర్లపల్లి కవిత, పెనుకుల రాయములు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని నిరసన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త):




ఈ నెల 29న సోమవారం నుంచి మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు నిలిపివేయనున్నట్లు మధ్యాహ్న భోజన జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించిన మరుసటి రోజు మధ్యాహ్నం భోజనాన్ని తిరిగి ప్రారంభిసామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఓదెల రమేష్, లంక విజయ్, రావిశెట్టి స్వరూప, జిల్లాల వరలక్ష్మి, రత్నమాల, తిపిరి శెట్టి లావణ్య, పాటకుల కళావతి, దారవేణి అంజయ్య, జంగం లక్ష్మి తదితరులున్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి.... టీఆర్ఎస్ పార్టీ లక్ష్యం

**- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**శంకరపట్నం, ప్రభాత వార్త:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి టీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని, సిఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నట్లు మానకొండూరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక రథసారధి చైర్మన్ రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం శంకరపట్నం మండలంలోని ఎరడపల్లిలోని సిసి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన, అర్కండ్ల గ్రామంలో నూతనంగా మంజూరైనా ప్రభుత్వ రేషన్ షాప్‌ను ప్రారంభించి, కొత్తగట్టు గుట్టపై గల శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవాలయం ఆవరణలో కళ్యాణ మండపం నిర్మాణానికి శంఖుస్థాపన చేసి, కన్నాపూర్, రాజాపూర్, కొత్తగట్టు, కేశవపట్నం పలు గ్రామాల్లో లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పేద కుటుంబాల ఆర్థిక ఎదుగుదల ధ్యేయంగా దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలో సిఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిధులను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రోడ్లు, తాగునీటి సదుపాయం, చెరువులు, కుంటలు అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు విడుదల చేస్తూ పేద కుటుంబాల ఎదుగుదల కోసం దళిత బంధు పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు, కులవృత్తులను ప్రోత్సాహించేందుకు గొల్ల, కురుమ కులస్థులకు గొర్రెల పంపిణీ, ముదిరాజ్ కులస్థులకు ఉచితంగా చేప పిల్లలతో పాటు వాహనాలను, రైతులకు రాయితీ ద్వారా ట్రాక్టర్లను అందజేసి పెట్టుబడి సహాయంగా ఎకరాకు సంవత్సరానికి 10వేల





రూపాయలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను విడుదల చేసి ప్రతి దేవాలయంలో పూజారులకు దూపదీప నైవేద్యంతో పాటు వేతనాలు, తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాకే తల మాణికంగా ఉన్న కొత్తగట్టు గుట్టపై శ్రీ మత్స్యగిరింద్ర స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగా సిజిఎఫ్ నిధుల నుండి 36 లక్షలకు పై చిలుకు నిధులను వెచ్చించి, దేవాలయం ప్రాంగణంలో కళ్యాణ మండపాన్ని నిర్మాణం చేయడం జరుగుతుందని వెల్లడించారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి ఉమ్మెంతల సరోజన, వైస్ ఎంపిపి పులికోట రమేష్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, సర్పంచులపూర్ మండల అధ్యక్షులు పల్లె సంజీవ రెడ్డి, ఎంపిటిసి అప్పారావు, మండల అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు రంజీత్ రావు, అనిత శ్రీనివాస్, కాటం వెంకట రమణారెడ్డి, వసంత నరసింహ రెడ్డి, కిషన్ రావు, మత్స్యగిరింద్ర స్వామి, దేవస్థానం చైర్మన్ శ్యామ్ రావు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్, సింగిల్ విండో చైర్మన్లు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటిసిలు, రైతు సమితి జిల్లా కో ఆర్డినేటర్ తిరుపతి రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు మలహాల్ రావు, సతీష్ రెడ్డి, సుధాకర్, కోటిలింగం, శ్రీనివాస్‌తో పాటు వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకన్న ఆశీర్వాదం చొప్పదండి ప్రజలపై ఉండాలి

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త:** వెంకటేశ్వర స్వామి కృప ఎల్లవేళలా చొప్పదండి ప్రజలపై ఉండాలని, ఆ వెంకన్న ఆశీర్వాదము ప్రతి ఒక్కరిని ముందుకు నడిపిస్తుందని, అందుకు వెంకటేశ్వర స్వామి కృపకు ప్రతి ఒక్కరూ పాత్రులు కావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి కోరారు. ఈ మేరకు చొప్పదండి శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయం లో శ్రావణమాసంలో ప్రతి ఏటా నిర్వహించే శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ పూజరి పోలోజు సాయచరణవార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, మార్కెట్ మాజీ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లివిజయలక్ష్మి సాంబయ్య, ఆలయ మాజీ చైర్మెనలుమాచు రామకృష్ణలను ఘనంగా ఆలయ కమిటీ సన్మానించి సత్కరించారు. వేద పురోహితుల వేద మంత్రాల మధ్య అత్యంత వైభవంగా కన్నుల పండుగగా వేంకటేశ్వర్‌స్వామి వారి కళ్యాణంలో బాగంగా శ్రీదేవి, బూదేవి,శ్రీనివాసుని ని కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో ప్రతిఏటా స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా ఆలయ కమిటి నిర్వహించడం పట్ల కమిటిని



అభినందించారు. అనంతరం వెంకటేశ్వరస్వామి కళ్యాణం అనంతరంభక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత అధ్యక్షులు వెంసాని రవీందర్ యాదవ్, కార్యదర్శి మరిమడ్ల రాజిరెడ్డి, వెల్మ విజేందర్ రెడ్డి, బొడిగె వెంకటేష్, మునిగాల సుధాకర్ గౌడ్, పూసాల భూమేశ్వర్, కట్ల సత్యం, పిట్టల సత్యం, మండల మల్లికార్జున్ రెడ్డి, ఎలిగేటి దామోదర్, శివారెడ్డి, నిరంజన్, డోలక్ రాజు, దండే రమాదేవి, దండే లింగన్న, మాజీ ఎంపిటిసి ఎలిగేటి తిరుపతి, సర్పంచ్‌లు వెల్మ నాగిరెడ్డి, గుంట రవి, కట్ల వెంకటేశం, దూస రాము, నాయకులు బత్తిని సంపత్, ఏవన్‌రెడ్డి, బొడిగె అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలో అతిపెద్ద క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా బుధవారం జాతర కావడంతో భక్తులు వివిధ జిల్లాల నుండి అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి మొక్కులు



చెల్లించుకున్నారు. హన్మకొండ జిల్లా నడికుడ గ్రామస్తులైన యాదవులు ఆలయానికి తరలిస్తున్న భక్తులు కలిసికట్టుగా బోనాలను ఒక లైన్‌గా పెట్టి దీపాలు వెలిగించారు. శివసత్తుల పూనకాలతో స్వామివారిపై ఉన్న నమ్మకానికి ఇదొక నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయానికి మా నడికుడ గ్రామం నుండి మూడు సంవత్సరాలకు ఒకసారి అందరం కలిసికట్టుగా వస్తామని స్వామివారిని కోరుకోగానే కొంగు బంగారం అయ్యేలా చేసే దేవుడు ఓదెల మల్లన్న అని భక్తులు అన్నారు. నడికుడ గ్రామస్థులు మొర్రి మణెమ్మ, ఎల్లావుల చేరాలు, అప్పం ఐలయ్య, కొడారి చంద్రయ్య, మొర్రి కొమరమ్మ, ఓదమ్మ, ప్రశాంత్, కోడారి రజిత తదితర భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థిని



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఆల్ఫోర్స్ ఇ - టెక్నో విద్యార్థిని లాస్యప్రియ ఎంపిక అయినట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ - టెక్నో పాఠశాలలో రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపికైనా విద్యార్థిని చైర్మన్ వి. నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడల ద్వారా విద్యార్థులకు ఉత్సాహం కల్గుతుందని వారిలో దాగి ఉన్న పోటీతత్వాన్ని వెలికి తీయవచ్చని అన్నారు. క్రీడా రంగానికి చేయూతనివ్వడమే కాకుండా చాలా నిధులు కేటాయిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించిన ఎంపీ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలం పెద్దబొంకూరు గ్రామంలో సిఎస్ఆర్ నిధులు 10లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఎంపీ వెంకటేష్ నేత, ఎ మ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, సర్పంచ్ మాన స, ఎంపిటిసి వసంత సంపత్, ఎంపిటిసి వసంత వెంకటేశం, ఉపసర్పంచ్ సంపత్, మిట్టపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సరోత్తం రెడ్డి, నవీన్, నరేష్, లక్ష్మిరాజం , సీపల్లి శ్రీనివాస్, రాజేశం, సంపత్ తదితరులున్నారు.

## ఎన్ఆర్ఐ ఔదార్యం
## ఆవాస భవన నిర్మాణానికి రూ.1 లక్ష విరాళం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాస నూతన భవన నిరా ్మణానికి రూ.1 లక్ష విరాళాన్ని ఓ ఎన్ఆర్ఐ కుటుంబం అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.కరీంనగర్ పట్టణానికి చెందిన కొమురవెల్లి మధుకుమార్-మాధవి దంపతులు అమెరికాలో ఉద్యోగం చేస్తూ స్థిరపడ్డారు.స్వదేశంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థకు తమవంతుగా సహాయమందించాలని నిర్ణయించుకుని జగిత్యాల పట్టణంలో గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం గురించి మిత్రుల ద్వారా తెలుసుకున్నారు.స్వయంగా ఆవాసానికి విచే ్చసి విద్యార్థులతో ముచ్చటించారు.నూతన భవన నిర్మాణానికి 1 లక్ష రూపాయలు అందించిన ఈ దంపతులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో మధుకుమార్-మాదవి కుటుంబ సభ్యులతో పాటు ఆవాస కమిటీ సభ్యులు బెజ్జంకి సంపూర్ణ చారి,చిత్తారి మధుకర్,ఎలగందుల సత్యనారాయణ,కటుకం సునీల్ రావు,ఆవాస ప్రముఖ్ సుద్దాల మల్లేషం తదితరులు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

**- నోడల్ ఆఫీసర్, డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని నోడల్ ఆఫీసర్, డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ చెప్పారు. బుధవారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ ఎన్టీపీసీలోని మిలినీయం హాల్‌లో తెలంగాణ రాష్ట్ర రిక్రూట్మెంట్ బోర్డు నియమావళి మేరకు పెద్దపల్లి జోన్ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లకు, అబ్జర్వర్లకు, రీజనల్ కో ఆర్డినేటర్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమీషనర్ పరిధి పెద్దపల్లి జోన్‌లో కానిస్టేబుల్ నియమాక ప్రిలిమినరీ వ్రాత పరీక్ష కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్, పెద్దపల్లి డిసిపి రూపేష్ తెలిపారు. ఈ సందర్భంగా డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ఈ నెల 28న అభ్యర్థులు పరీక్ష రాసేందుకు పెద్దపల్లి జోన్ పరిధిలో 24 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష ఉంటుందని, పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జోన్ రీజనల్ కో ఆర్డినేటర్ జైరోసిద్దన్, ఎఆర్ ఎసిపి సుందర్ రావు, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ రమేష్‌బాబు, రామగుండం సిఐ కణతల లక్ష్మినారాయణ, మంథని సిఐ సతీష్, పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్, ఆర్ఐ మధూకర్, శ్రీధర్, విష్ణు ప్రసాద్ తదితరులున్నారు.

# సిఎం సభకు చురుగ్గా ఏర్పాట్లు



**- పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరయ్యే బహిరంగ సభ కోసం ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయని పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత పేర్కొన్నారు .బుధవారం బహిరంగ సభ జరిగే సభాస్థలిని ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల 29న జరిగే బహిరంగ సభకు లక్ష మంది హాజరవుతారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని మూడు నియోజక వర్గాల నుంచి సిఎం సభ కోసం పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెరాసా నాయకులు, అధికారులు, పలువురు పాల్గొన్నారు.

# చదువుకుంటూ... సాయం చేయండి

**- అరవింద్‌కు అండగా నిలువండి - డిగ్రీ చదివే దివ్యాంగుడి వేడుకోలు**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబంలో పుట్టిన అరవింద్ పుట్టుకతో దివ్యాంగుడు. తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ అరవింద్‌కు కష్టం లేకుండా స్థానికంగా ఇంటర్ వరకు చదివించారు. కానీ ఉన్నత చదువుకుల చదువుకునేందుకు అరవింద్‌కు అంగవైకల్యం అడ్డురావడంతో తోటి స్నేహితులు కళాశాలకు తీసుకెళ్లుతున్నారు. నిత్యం వారికి ఇబ్బందులు పెట్టకుండా ఎవరైనా దాతలు తనకు సాయం అందించాలనీ అరవింద్ కోరుతున్నారు. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన గాలి రాజవ్వ-చంద్రయ్యల కొడుకు అరవింద్. అంగవైకల్యం ఉన్నప్పటికి చదువుకోవాలనే తపనతో గ్రామంలోనే ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. వేములవాడ ఆగ్రహారం డిగ్రీ కళాశాలలో బీ.ఏలో ఆడ్మిషన్ తీసుకున్నాడు. కానీ నిత్యం కాలేజీకి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాడు. అరవింద్ స్నేహితులు వారి వాహనాల పై తీసుకవెళ్లుతున్నప్పటికి ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. తన బాధను చూసి ఎవరైనా దాతలు,స్వచ్ఛంద సంస్థలు మూడు చక్రాల స్కూటర్‌ను అందించాలనీ అరవింద్ వేడుకుంటున్నాడు. ఉన్నత చదువులు చదివి తనవంతు సాయంగా సమాజనికి సేవ చేయాలనే అరవింద్ సంకల్పానికి దాతరు చేయూతనందించాలనీ తోటి స్నేహితులు చెబుతున్నారు. అరవింద్‌కు స్కూటర్ అందేలా దాతలు ముందుకు రావాలని తల్లిదండ్రులు, స్నేహితులు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి ఎంపీ, ఎమ్మెల్యే



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పెద్దపల్లి దాసరి మనోహర్‌రెడ్డి, ఎంపీ వెంకటేష్ నేత పిలుపునిచ్చారు. బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో తెరాస ముఖ్య నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 29న సీఎం కేసీఆర్ పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వస్తున్నారన్నారు.నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవం అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఇందుకోసం మండలం నుండి ప్రజలు వేలాదిగా తరలివచ్చేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపల్లి జిల్లాను ఏర్పాటు చేశారని, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని అందుకోసం నియోజకవర్గం తరపున బహిరంగ సభను విజయవంతం చేసి కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. కొత్త జిల్లా ఏర్పాటు అవడం వల్ల పరిపాలన సౌలభ్యం ఏర్పడిందన్నారు. ప్రజల ముంగిట పరిపాలన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, రైతు బంధు మండలాధ్యక్షుడు నిదానపురం దేవయ్య, ఏఎంసీ చైర్మన్ కొట్టే సుజాత-రవి, పీఏసీఎస్ చైర్మన్ లు చదువు రామచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం, వైస్ చైర్మన్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, డైరెక్టర్‌లతోపాటు తేరాస ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# కెసిఆర్ ఓటమి భయంతో ప్రజాసంగ్రామ యాత్రను అడ్డుకుంటున్నారు

**- బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి**



**మంథని - ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ మునుగోడులో టిఆర్ఎస్ ఓటమిపాలు అవుతుందని భయంతోనే బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజాసంగ్రామ యాత్రను అడ్డుకుంటున్నాడని బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సునిల్‌రెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్రఅద్యక్షుడు బండ సంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన మౌనదీక్ష చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంగ్రామ యాత్రను విచ్చిన్నం చేసి బండి సంజయ్‌ను అరెస్టు గృహనిర్బంధం చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ప్రజాసంగ్రామ యాత్రతో బిజెపికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేని కెసిఆర్ ఇలాంటి పనులు చేస్తున్నాడని ఆయన అన్నారు. రాష్ర ంలో బిజెపి పుంజుకుంటున్న తరుణంలో పోలీసు వ్యవస్థతో అడ్డుకుంటున్నాడని మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి భారీమోజార్టీతో విజయం సాధిస్తాడని ఆయన అనార్రు. అసెంబ్లీ సాక్షిగా అవినీతికి పాల్పడిన వారు తన కుటుంబసబ్యులైన వదిలిపెట్టేది లేదని చెప్పిన కెసిఆర్ ప్రస్తుతం తన కుతురు కవితపైన లిక్కర్ స్కాం ఆరోపణలు వస్తున్న తరుణంలో ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ఆయన అన్నారు. కెసిఆర్ పాలనపైన ప్రజలు విసిగిపోయారని త్వరలో ప్రజలు టిఆర్ఎస్‌కు బుద్దిచెపుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడ ఎడ్ల సదాశివ్, ప్రధానకార్యదర్శులు సబ్బని సంతోష్, పబ్బతిరుపతి, ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి బోయిని నారాయణ, నాయకులు భోగోజు శ్రీనివాస్, నాంపల్లి రమేశ్, రేపాక శంకర్, మేకల నరేశ్,ముడుపోజు వెంకటరాజం, కాసర్ల సూర్య, ఎడ్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనంకు స్పందన

# కొట్టిన చెట్టు కొమ్మల తొలగింపు




**రామగిరి-ప్రభాతవార్త:** రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని కార్మికులు నివసించు సెంటీనరీకానీలో గల క్వార్టర్ల మధ్యలో ఉన్న చెట్టు ఏపుగా పెరగడంతో కొమ్మలను సంబంధిత అధికారులు కొన్ని రోజుల క్రితం కొట్టారు. కానీ వాటిని అక్కడి నుంచి తొలగించక పోవడంతో దోమలు పెరుగుతున్నాయని కార్మికుల ఆ ప్రాంతంలో నివసించు వారి ఇబ్బందులను గ్రహించి "చెట్టు కొమ్మలను కొట్టారు తీయడం మరిచారు" అధికారుల పనితీరుకు నిదర్శనం అనే శీర్షికను గత శనివారం "వార్త దిన పత్రిక"లో ప్రచురించిన కథనంకు అధికారులు స్పందించి కొట్టిన చెట్టు కొమ్మలను పూర్తిగా తొలగించారు. దీంతో ఆ కాలనీ, ప్రాంతంలోని కార్మికుల కుటుంబాల సభ్యులు కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.

# సృజనాత్మక, సమాజహిత ప్రాజెక్ట్‌లను రూపొందించాలి

**- ఎస్‌సిఇఆర్‌టి సంచాలకులు ఎం.రాధారెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సృజనాత్మక, గుణాత్మకతో కూడిన సమాజోపయోగమైన ఆవిష్కరణలను రూపొందించి విద్యార్థులు ఇన్‌స్పైర్ అవార్డుల నామినేషన్ల ప్రక్రియలో పెద్ద ఎత్తున పాల్గొనాలని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ సంచాలకులు ఎం.రాధారెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర ంలోని జిల్లా విద్యా శాఖ అధికారులకు ఎన్ఐఎఫ్ఎస్‌సిఇఆర్‌టి సంయుక్త ఆధ్వర్యంలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను ఇన్‌స్పైర్ట్ అవార్డుల ప్రక్రియకు సంబంధించిన పాఠశాలల రిజిస్ట్రేషన్, నామినేషన్లు, ప్రాజెక్టుల అప్ లోడింగ్‌ల విధానాలపై వెబినార్ ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పలు సూచనలు చేశారు. ప్రతి పాఠశాల 5 ప్రాజెక్ట్‌లను నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎస్‌సి ఇఆర్‌టి అకాడమిక్ సలహాదారు ఎస్.సురేష్‌బాబు, ఎన్ఐఎఫ్ తెలంగాణ ప్రతినిధులు వివేక్, అవినాష్, సమల్, మెరిన్, సుబదీప్ బెనర్జీ, జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు తదితరులు తెలిపారు.

## పేద కుటుంబాలకు అండగా దుబ్బాక రమేశ్

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని జిల్లెళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబాలకు



చెందిన మల్లవ్వ, ఎదుల లక్ష్మి కుటుంబాలకు రాష్ట్ర బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బాక రమేశ్ రైస్ బ్యాగ్‌ను అందించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సాయం పొందిన వ్యక్తులు దుబ్బాక రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరి పర్శరాములు, దుబ్బాక శ్రీనివాస్, అశోక్, శ్రీకాంత్‌రెడ్డి, నందు, వినయ్‌రెడ్డి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతు కూతురుకు కరీంనగర్ డెయిరీ చేయూత

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో పాడి రైతు పోచంపల్లి



దేవయ్య-బాలలక్ష్మిల కూతురు సౌమ్య వివాహానికి కరీంనగర్ డెయిరీ అందించిన పుస్తెమట్టెలను డెయిరీ రూట్ సూపర్‌వైజర్ గుర్రం సతీష్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అందులో భాగంగానే కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తెమట్టెలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబులాపూర్ పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు కొత్త సంతోష్‌గౌడ్, సెక్రటరీ కొమ్మట భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిఆర్ఎస్ యూత్ నాయకుడి జన్మదిన వేడుకలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని జిల్లెళ్ల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యువ



నాయకుడు నర్రా వినయ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బిసి రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బాక రమేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అగ్గి రాములు, డిఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**- ఎమ్మెల్యేను కోరిన సర్పంచ్ అంజిబాబు**

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఆర్అండ్‌బి ప్రధాన రహదారి ఎస్సీ కాలనీ మీదుగా ఎన్గల్ గ్రామం వరకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచి చిలుక అంజిబాబు



బుధవారం వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ తెలిపారు. అలాగే గ్రామం లోని వడ్డెర కాలనీలో కాలనీ ప్రజలకు మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంబ ప్రభాకర్, సిరిగిరి భూమయ్య, సుధాకర్, సంటి శ్రీనివాస్, ప్రకాశ్, నీరటి రత్నయ్య, పెంట శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**- టిపియుఎస్ రాష్ట్ర కార్యదర్శి జగన్ మోహన్ డిమాండ్**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్ర కార్యదర్శి జగన్మోహన్, జిల్లా అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.



బుధవారం తంగళపల్లి మండలంలోని పలు పాఠశాల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని ఏళ్లు గడుస్తున్నా ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతుల ప్రక్రియ మొదలు కావడం లేదని ఆరోపించారు. 317 జీవోకు సంబంధించిన అప్పీలను పరిష్కరించాలని, 13 జిల్లాల స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలని పేర్కొన్నారు. కేజీబీవీ మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల కొరతకు అనుగుణంగా విద్యావాలంటీర్లను నియమించి, డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పద్మారెడ్డి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల రెడ్డి సంఘం నోటిఫికేషన్ విడుదల

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలం రెడ్డి సంఘం ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎన్నికల నిర్వహణ అధికారి ఎడమల హనుమంతరెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రెడ్డి సంఘం ఎన్నికలు శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా జరుగుతాయని వెల్లడించారు. ఇందులో ఆసక్తి ఉన్న మండల రెడ్డి సోదరులు పోటీ చేయవచ్చని తెలిపారు. ఈ ఎన్నికల్లో రెడ్డి సంక్షేమ సంఘంలో సభ్యత్వం ఉన్నవారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మాజీ అధ్యక్షులు కూర శంకర్‌రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎగుమామిడి కృష్ణారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు ఎడమల భూపాల్‌రెడ్డి, ఎడమల తిరుమలరెడ్డి, ఆసాని సత్య నారాయణరెడ్డి, దోర్నాల జయరాంరెడ్డి, దోర్నాల సంజీవరెడ్డి, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



## ఎస్ఐని కలిసిన మానాల ప్రజాప్రతినిధులు

**రుద్రంగి, ప్రభాతవార్త :**
రుద్రంగి మండల నూతన ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్‌ను మంగళవారం మానాల తెరాస పార్టీ నాయకులు




మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల తెరాస పార్టీ అధ్యక్షుడు దెగావత్ తిరుపతి మాట్లాడుతూ ఉమ్మడి మానాల గ్రామాలు ఎస్ఐ ప్రభాకర్ శాంతి భద్రతలకి అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉమ్మడి మానాల పరిధిలో సమస్యలు వెనువెంట చేరవేస్తే పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ఎస్ఐని కలిసిన వారిలో తాజా మాజీ వైస్ ఎంపీపీలు పీసరి భూమయ్య, బాధనవేని రాజారాం, తిక్క భూమన్న, నాయిని రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ సభ్యత్వ నమోదు

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం నర్సింగాపూర్ ఉన్నత పాఠశాలలో డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. సందర్భంగా డిటిఎఫ్



జిల్లా బాధ్యులు వంగ తిరుపతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలలో స్కావెంజర్ నియామకం చేపట్టి కనీసం పాఠశాల విద్యా ప్రగతికి విద్యావాలంటీర్లను నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పూర్తిస్థాయి పాఠ్యపుస్తకాలను వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ చందుర్తి మండలం అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, సురేష్, శ్రీధర్, రాజు, పురుషోత్తం, వంకాయల లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వృద్ధుడు ఆత్మహత్య

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మారుపాక లింగయ్య(78) సంవత్సరాల వృద్ధుడు బుధవారం వేకువజామున ఇంటిముందు విద్యుత్ స్తంభానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. లింగయ్యకు అనారోగ్య సమస్యలు అధికం కావడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున చూసేసరికి లింగయ్య ఉరితాడుకు వేలాడుతూ కనిపించాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి భార్య పోశవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. సంఘటన స్థలాన్ని గ్రామ సర్పంచి మ్యాకల పర్శరాములు, ఎంపీటీసీ మ్యాకల గణేష్ సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



## ఈవో శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలి

శంకరపట్నం, ప్రభాత వార్త:
శంకరపట్నం మండలం కొత్తగట్టు గుట్టపై గల శ్రీ మత్స్యగిరింద్ర స్వామి దేవస్థానం దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలని, టిఆర్ఎస్ పార్టీ శంకరపట్నం మండల శాఖ ఉపాధ్యక్షులు మొకిరాల రమణరావు డిమాండ్ చేశారు. బుధవారం శంకరపట్నం మండలం కొత్తగట్టు గుట్టపై గల దేవాలయ ప్రాంగణంలో రమణరావు మాట్లాడుతూ... ఆలయ ఈవోగా విధులు నిర్వహిస్తున్న నాగారపు శ్రీనివాస్ నియంత పోకడ అవలంభిస్తూ, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవాలయం అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకొని శంఖుస్థాపన కార్యక్రమాన్ని చేపడితే, శిలాఫలకంపై స్వామివారి పేర్లను తప్పుడు తడకగా ముద్రించి ఆధ్యాత్మికతను అవమానపరిచాడని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవాస్థానం హుండీ లెక్కింపు సమయంలో ఈవో శ్రీనివాస్ నిరంకుశంగా వ్యవహరించి తన ఇష్టానుసారంగా లెక్కింపు చేస్తూ భక్తులకు ఆదాయ వ్యయాల ఖర్చులు భక్తులకు తెలియజేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవో శ్రీనివాస్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఈవో శ్రీనివాస్‌ను సస్పెండ్ చేసి భక్తులకు, గ్రామస్తులకు తగిన న్యాయం చేయాలని కోరారు.

## బహుజన ధూంధాం కరపత్రం ఆవిష్కరణ

జమ్మికుంట, ప్రభాత వార్త:
కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 28న ఉదయం 10 గంటల నుండి



బహుజన రాజ్యాధికారం కోసం జరిగే బహుజన ధూంధాం కరపత్రం ను జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో బహుజన ఉద్యమకారుడు సర్వాయిపాపన్న మోకుదెబ్బ (గౌడ సంఘం) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్‌తో కలిసి బహుజన ధూంధాం రాష్ట్ర వ్యవస్థాపక కన్వీనర్ గాయకుడు మచ్చ దేవేందర్, బహుజన నాయకుడు రాష్ట్ర కో ఆర్డినేటర్ మార్వాడీ సుదర్శన్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జక్కే వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా బహుజనులను చైతన్యం చేయడంలో మా సర్వాయిపాపన్న మోకు దెబ్బ ( గౌడ సంఘం) పాపన్న వారసులుగా బహుజన ధూంధాం కు పూర్తి సహకారం అందిస్తామని ఆటపాటలతో బహుజనులను చైతన్యం చేయాల్సిన బాధ్యత గాయకులపై ఉందని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ అన్నారు.

## గల్ఫ్ సేవా సమితి ఆర్థికసాయం

బుగ్గారం, ప్రభాతవార్త:
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన గల్ఫ్ సేవా సమితి సభ్యుడు మసర్తి పొచన్నకు ప్రమాదవశాత్తు కాలు విరగగా విషయం తెలుసుకున్న గల్ఫ్ సేవా సమితి సభ్యులు అతడి ఇంటికి వెళ్ళి పరామర్శించి గల్ఫ్ సేవా సమితి నుండి 5000 రూపాయలు ఆర్థికంగా సాహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల రాజేష్, బత్తిని మహేష్, అజ్మీర్ షరీఫ్, సుంకం గంగారెడ్డి, సిరిమల్లె శ్రీనివాస్, మహబుబ్ ఆలీ, ఎడ్ల శేఖర్, బొ ఒతల శ్రీనివాస్, మడ్డి శ్రీధర్, జంగ బాలయ్య పాల్గొన్నారు.



## హరితహారంలో భాగంగా మొక్కల పంపిణీ

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:
హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం 18వ డివిజన్‌లో



ముదిరాజ్ కాలనీలో మహిళలకు 18వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి - కృష్ణ గౌడ్ పూలు, పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.... మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని, భావితరాలకు అందివ్వాలని డివిజన్ ప్రజలను కోరారు. మొక్కలను నాటడంతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, డివిజన్ నాయకులు, జవాన్ మల్లేశం, ఆర్‌పి రోజా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూలక్ష్మీ మహాలక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట మున్సిపల్ పరిధిలో రామన్నపల్లిలో శ్రావణ మాసం



ముగింపు సందర్భంగా భూలక్ష్మి మహాలక్ష్మి అమ్మవార్లని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు తో పాటు దేశిని కోటి, కౌన్సిలర్లు మేడిపల్లి రవీందర్, పాతకాల రమేష్, మేడిపల్లి వెంకన్న పాల్గొన్నారు.

## భగవాన్ నామస్మరణతోనే సమాజంలో మంచి గుర్తింపు

**లోకమాత పోచమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించిన శ్రీశ్రీ సద్గురు మహాదేవ స్వామి**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:
జగిత్యాల పట్టణంలోని పురాణిపేటలో స్వయంభు వెలసిన శ్రీలోకమాత పోచమ్మ తల్లి 60వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలను శ్రీశ్రీ సద్గురు మహాదేవ స్వామి వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భారతదేశం విశాలమైన దేశం మనసులో దైవత్వం ఉంటే మానవ సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని సమాజంలో రెండు దారులు ఉంటాయని, మంచి దారి ఎన్నుకున్న వారికి శ్రీలోకమాత తల్లి ఆశీర్వాదం ఉంటుందన్నారు. తల్లి తండ్రి పూజించిన తర్వాత భగవంతుని కొలవాలని అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని భక్తుల ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా గాయత్రి హావనం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:
శ్రీమద్విరాజ్ విశ్వకర్మ సత్సంగం ఆధ్వర్యంలో శ్రావణ బుధవారం



సందర్భంగా లోక కళ్యాణార్థం సత్సంగం ఆవరణంలో 11 మంది దంపతులచే వంగల భాస్కర్ గురుస్వామి పర్యవేక్షణలో మహా గాయత్రి హావనం వైభవంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం గావించారు. ఈ కార్యక్ర మంలో గురుస్వామి వంగల భాస్కర్, పాత్రికేయులు టివి సూర్యం, కళాశ్రీ గుండేటి రాజు, జగిత్యాల క్లబ్ సెక్రెటరీ రవీంధర్ రెడ్డి, బెజ్జంకి లక్ష్మణ్, బొందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హరి హరాలయమంలో ఘనంగా రుద్ర హవనం, అన్నపూజ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:
జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణవీధి హరిహరాలయంలో బుధవారం రుద్రహోమం, పరమేశ్వరునికి అన్నపూజ కార్యక్రమం ఘనంగా



నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. రుద్ర హవనంలో భాగంగా మన్య సూక్తము, దుర్గా సూక్తం, పంచోపనిషత్తులు తదితర సూక్తులతో హవనమును కొనసాగించారు. విచ్చేసిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదములు ఆశీర్వచనములు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్య క్రమం కొనసాగింది. వైదిక క్రతువులు సభాపతి తిగుళ్ళ సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో తిగుళ్ళ సత్యనారాయణ శర్మ, రావులపల్లి శేష శర్మ, సిరిసిల్ల రాజేంద్ర శర్మ, మోతె రాజగోపాల్, మధుసూదన్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు టిఎస్ఎస్‌సి హైదరాబాద్‌లో ఉచిత శిక్షణ కార్యక్రమం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:
టిఎస్ఎస్‌సి స్టడీ సర్కిల్ హైద్రాబాద్ వద్ద యుపిఎస్‌సి(సిఎస్ఎటి-2023) ఉచిత శిక్షణ కార్యక్రమంలో ప్రవేశం కొరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. కావున జగిత్యాల జిల్లాలోని ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులైన ఎసి, ఎస్టీ, బిసి, మైనారిటీ, వికలాంగుల అభ్యరు లు వచ్చేనెల 7న సాయంత్రం 5:00గం లోపు సంబందిత వెబ్‌సైట్ ద్వారా అర్హులైన అభ్యర్థు లందరు తమ యొక్క అప్లికేషన్ ను ఆన్లైన్ ద్వారా సమర్పించవలసిందిగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ తెలిపారు. ఇది పూర్తిగా రెసిడెన్సియ ల్ పద్దతిలో ఉచిత భోజన వసతి సౌకరా ్యలతో పాటు దీర్ఘకాలిక శిక్షణను అందించబడును. ఇట్టి సదావకాశాన్ని జిల్లాలోని ఆసక్తి గల అభ్యర్థులందరూ వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు డైరెక్టర్ స్టడీ సరి ్కల్ ఫోన్ నెంబర్ 9959264770 కి సంప్రదించగలరు.

## మహిళ సమైక్య ఆధ్వర్యంలో చైర్పర్సన్ జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:
జగిత్యాల పట్టణంలోని మహిళ సమైక్య ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగ శ్రావణి జన్మదినం పురస్కరించుకొని మెప్మా పట్టణ సమైక్య భవనంలో సమైక్య అధ్యక్షురాలు అరుణ కేక్ కట్ చేసి చైర్ పర్సన్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డియంసి సునీత, టియంసి రజిత, సీఓ, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# అనేది రామ... ఆడేది డ్రామా..

**- ఎమ్మెల్యే జోగు రామన్న**

జైనథ్, ప్రభాతవార్త

అనేది రామ.. ఆడేది డ్రామా బీజేపీ కేంద్ర ప్రధాని నరేంద్ర మోడీ వ్యవహార శైలి అలా ఉంటుందని ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారని ఎమ్మెల్యే జోగు రామన్న పేర్కొన్నారు. జైనథ్ మండలంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా 48 మందికి కొత్త పింఛన్ కార్డులను అందజేశారు. అనంతరం 89 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మితో పాటు షాదీముబారక్ చెక్కులను, అలాగే కిశోర బాలికలకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్స్‌ను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల సంక్షేమానికి కావాల్సిన ప్రతి



సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇంటింటికీ స్థానిక లీడర్లు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు నేరుగా తీసుకెళ్లి లబ్దిదారులకు అందజేసిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పిల్లల ఉన్నత చదువుకై తల్లిదండ్రుల కలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంగ్లీష్ బదులను ప్రారంభించి ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలకు రైతుబంధు, రైతుబీమా , రైతులకు ఉచిత కరెంట్, పింఛన్లు, భారతదేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ గోవర్ధన్, జడ్పీటీసీ అరుంధతి, మండల ప్రెసిడెంట్ వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, అధికారులు వాణిశ్రీ, రాఘవేంద్రనాథ్, గజానన్, సర్పంచ్ దేవన్న, పురుషోత్తం, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త



## సీఎం కేసీఆర్ ఆసరాతో పేదవ్వకు చేయూత

**- ఎమ్మెల్యే అజ్మీరా రేఖాశ్యామ్ నాయక్**

ఉట్నూర్, ప్రభాతవార్త

సీఎం కేసీఆర్ ఆసరాతో పేదవ్వకు చేయూత అందుతుందని ఎమ్మెల్యే అజ్మీరా రేఖాశ్యామ్ నాయక్ అన్నారు. పెంబి మండలంలోని పలు గ్రామాలకు మంజూరైన ఆసరా పెన్షన్‌కార్డ్సు ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యాం నాయక్ బుధవారం ఇటిక్యాల గ్రామ పంచాయతీ వద్ద లబ్దిదారులకు పంపిణీ చేఆరు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి పేదింటి పెద్ద కొడుకగా ప్రతి కుటుంబానికి బాసటగా కార్డ్స్ పంపిణీకి సీఎం కేసీఆర్ కృషి చేశారన్నారు. నూతన రాష్ట్రం సాధించి బంగారు కళలు సహకారం చేసుకుంటున్నారని, కొత్త రాష్ట్రం అయిన అన్ని రాష్ట్రాల కంటే అభివృద్ధిలో మొదటి స్థానంలో దూసుకొని పోతున్నామని, ప్రస్తుతం దేశం మొత్తం తెలంగాణ వైపే చూస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## వీవీని ఏర్పాటు చేసిన బలరాం జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని కుమారి గ్రామంలో విద్యార్థుల అవసరార్థం తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ గ్రామస్తుల కోరిక మేరకు తన సొంత ఖర్చులతో విద్యావలంటీర్‌ను ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 140 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి ఒకే ఉపాధ్యాయురాలు పాఠాలు బోధిస్తున్నారు. కనీసం ముగ్గురు ఉపాధ్యాయులు ఉండాల్సిందిపోయి ఒక్కరిపోతనే ఐదోతరగతి వరకు పాఠాలు బోధిస్తున్నారు. ఈ సమస్యను గ్రామస్తులు బలరాం దృష్టికి తీసుకెళ్లారు. బలరాం పాఠశాలను సందర్శించి అక్కడి స్థితిగతులను చూసి అత్యవసరమైన వీవీని నియమించడం హర్షణీయ.ప్రజలంతా బలరాం చేసే సమాజ సేవ గురించి మాట్లాడుకోవడం అభినందనీయమని గ్రామపెద్దలు పేర్కొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో మౌన ప్రదర్శన

ఆదిలాబాద్,ప్రభాతవార్త

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్ట్‌కు నిరసనగా బీజేపీ శ్రేణులు పార్టీ కార్యాలయంలో మౌన ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ పిలుపు మేరకు జిల్లా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఉదయం 10.30గంటలకు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు నోటికి గుడ్డ కట్టుకొని 45 నిమిషాల పాటు మౌన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జిల్లా నాయకులు మయూర్‌జకాటే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ, కుటుంబ నియంతృత్వ పాలన కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదలను ఓర్వలేక బండి సంజయ్‌కి ప్రజల్లో వస్తున్నా ఆదరణను చూసి తట్టుకోలేక ఈ కేసీఆర్ అప్రజాస్వామికంగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. ఈదీక్షలో జిల్లా నాయకులు దినేష్ జోగురవి, లోకా ప్రవీణ్‌రెడ్డి, విజయ ముకుంద్‌రావు, పాయల శరత్, సోమ రవి, రాజన్న, సురేష్, రవి, నగేష్, రమేశ్, రాకేష్, నాయకులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ భవనం లేక..

## చెట్టు కిందే గ్రామ సభ

బోథ్, ప్రభాతవార్త



MANUAL TENDER NOTIFICATION

బోథ్ మండలంలోని పిప్పల్‌ధరి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం లేక బుధవారం చెట్టు కిందే గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సర్పంచ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ భవనం లేక గ్రామ సభ జనరల్ బాడి మీటింగ్‌తో సహా అన్ని చెట్టు కిందే నిర్వహించాల్సి వస్తుందని పేర్కొన్నారు. అన్ని కార్యక్రమాల్లో ముందుకు దూసుపోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్న గ్రామ పంచాయతీలపై దృష్టి సారించి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు చేపట్టాలని కోరారు. అలాగే తమ పంచాయతీకి వెంఎట నెన్స్ ఖర్చు కింద 51000 రూపాయలు రాగా అందులో 17000 మల్టీ వర్కర్స్‌కి 13000 ట్రాక్టర్ మెంటనెన్స్, 11000 కరెంట్ బిల్లుకే సరిపోతుందని, అదేకాకుండా గత ఆరు నెలలుగా విద్యుత్ బిల్లులు కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి చిన్న గ్రామ పంచాయతీలకు మెంటనెన్స్ ఖర్చు పెంచేలా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ భీంరావ్, సెక్రటరీ రజిత, వార్డుమెంబర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మండల విలేకరుల నూతన కార్యవర్గం ఎన్నిక

నేరడిగొండ,ప్రభాతవార్త

మండల విలేకరుల నూతన కార్యవర్గాన్ని బుధవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు ఫయాసోద్దిన్ (ఆంధ్రప్రభ), గౌరవాధ్యక్షులు కొప్పుల ప్రమోద్(సాక్షి), ఉపాధ్యక్షులు సృజన్‌రెడ్డి (సాక్షర), ప్రధాన కార్యదర్శి జాదవ్ రామారావు (జనం సాక్షి), కోశాధికారిగా పోతన్న (సూర్య), సంయుక్త కార్యదర్శిగా రాథోడ్ అజయ్ (నామస్తే తెలంగాణ), గౌరవ సలహాదారులుగా రవి (ఈనాడు), సలహాదారులు జి.దేవేందర్ (వార్త), షేక్ అజార్ (దిశ), కార్యదర్శిగా గంగయ్య (నవ తెలంగాణ), సభ్యులుగా ఆంధ్రజ్యోతి, సమస్తే తెలంగాణ , మన తెలంగాణ ఎన్నికయ్యారు. సంఘం సభ్యులందరూ కొప్పుల ప్రమోద్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఆనంద వ్యక్తం చేశారు. అనంతరం శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించారు.

## ఎమ్మార్పీఎస్ బంద్‌కు సహకరించిన వారికి కృతజ్ఞతలు

**- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ**

ఆదిలాబాద్, ప్రభాతవార్త

ఎమ్మార్పీఎస్ బంద్‌కు సహకరించిన జిల్లా ప్రయివేట్ విద్యాసంస్థల చైర్మన్ రంగినేని పవన్‌రావు, జనరల్ సెక్రటరీ వకులభరణం, ఆధినాథ్‌లను బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలో డైట్ కళాశాల ఎదుట మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మేగవల్ హత్య నిరసిస్తూ దేశ వ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి మేరకు అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థల సంఘాలకు, యజమాన్యాలకు, విద్యార్థులకు అధికారులకు, బంద్ విజయవంతం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా కమిటీ తరవున ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ, కో కన్వీనర్ గైక్వాడ్ సూర్యకాంత్ మాదిగ, పట్టణ నాయకులు ఆరెపల్లి రాజేశ్వర్ మాదిగ,మోతే అచల్ మాదిగ, పడిగేల సృజన్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రిపుల్ ఐటిలో శాంతియుత నిరసనకు దిగిన విద్యార్థులు

* విద్యార్థి సురేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్
* శాంతియుతంగా నిరసన తెలపాలని పిలుపునిచ్చిన విద్యార్థులు
* ఆందోళన హింసాయితతంగా మారకుండా యూనివర్సిటి చుట్టూ భారీగా మోహరించిన పోలీసులు
* యూనివర్సిటిని ముట్టడికి టీజేఏస్ యత్నం

ముధోల్,ప్రభాతవార్త

తరచూ ఏదో సంఘటనలు జరిగి నిలయాలకు మారింది జిల్లాలోని బాసర ట్రిపుల్ ఐటీ. మంగళవారం ఉరేసుకొని మృతిచెందిన విద్యార్థి సురేష్ ఘనట రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. యాజమాన్యం నిర్లక్ష్య దోరణితోనే విద్యార్థుళ ప్రాణాలు బలి అవుతున్నాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. సురేష్ మృతి పట్ల బుధవారం విద్యార్థులు శాంతియుత నిరసనకు పిలుపునిచ్చారు. సయమానికి ఆంబులెన్స్ అందుబాటులో ఉండి ఉంటే విద్యార్థి చనిపోయే వాడు కాదని యాజమాన్యంపై విద్యార్థుల ఆరోపణ. యూనివర్సిటిలో మెరుగైన విద్య, వైద్యం, ఆహారం ఇలా అన్నింటా సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లుగా పరిష్కారం కాక ముగ్గుతున్నాయని తమ నిరసనను వెళ్లబుచ్చుకుంటున్నారు. విద్యార్తుల నిరసనకు మద్దతు తెలువడానికి టీజేఎస్ నాయకులు యూనివర్సిటి ముట్టడికి ప్రయత్నించారు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ టీజేఎస్ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు పోలీసులు. యూనివర్సిటిలో గల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడం సిగ్గుచేటని టీజేఎస్ నాయకులు సర్దార్ వినోద్ కుమార్ ఎద్దేవా చేశారు. విద్యార్థి మృతిపై పూర్తి విచారణ జరిపించి అతని కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థి మృతికి సంతాపంగా సాయంత్రం 6 గంటలకు యూనివర్సిటిలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు విద్యార్థులు తెలిపారు.



## మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొన్న మండల నాయకులు

లక్ష్మణచందా,ప్రభాతవార్త

మండలంలోని నాయకులు దేవాదాయ,న్యాయ, అటవీశ్యాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి బుధవారం గండి రామన్న ఆలయం నుండి కదిలే ఆలయం వరకు ప్రారంభించిన పాదయాత్రలో లక్ష్మణచందా మండలంలోని నాయకులు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి అల్లోల సురేందర్‌రెడ్డి, తెరాస జిల్లా కార్యదర్శి అడ్వాల రమేష్, మండల కన్వీనర్ కోరిపెల్లి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి నరేష్‌రెడ్డి, నర్సాపూర్ ఎంపిటిసి గుజ్జారి గణేష్, మాజీ ఎంపిపి కేశం లక్ష్మి రమేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాన్ని వ రామర్శించిన ఎమ్మెల్యే

ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త

పట్టణ కేంద్రానికి చెందిన మున్సిపాలిటిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని సంగర్తి కవిత ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందగా బుధవారం ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్‌నాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వనిత మృతికి ముందే ఆమె భర్త కొద్ది రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలియగానే ఆ అనాథలైన చిన్నారులను చూసి ఎమ్మెల్యే చలించి పోయారు. చిన్నారులకు మంచి పాఠశాలలో చేర్పిస్తమని అలాగే ప్రభుత్వ సహాయం త్వరగా అందేలా చేస్తాం అని హామీ ఇచ్చారు. కొంత ఆర్థిక సహాయాన్ని చిన్నారులకు ఎమ్మెల్యే అందజేశారు. వారి వెంట పలువురు ప్రజా ప్రతినిధులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పైసలు ఇప్పించండి

* పైసలు ఇప్పించాలని కోరుతూ ఎంపీడీఓకు వినతిపత్రం అందజేత
* వారానికి రూ.100 చొప్పున సిబ్బంది వసూలు చేశారు
* సమస్య పరిష్కరించకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామంటున్న ఉపాధికూలీలు

కుభీర్, ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా పనిచేసిన ఉపాధిహామీ కూలీలకు పైసలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారానికి ఒకసారి చేసిన పనికి డబ్బులు చెల్లించాల్సి ఉండగా 8 వారాల నుండి కొందరికి పైసలు రాకపోవడం ఉపాధిహామీ కూలీలు కూలీ పైసలు ఇప్పించండి అని ఆఫీసుల చుట్టు చెక్కర్లు కొడుతున్నారు. వార్డు మెంబర్ సాయినాథ్ సమస్య ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని ఆయా గ్రామాలకు మేజర్ గ్రామ పంచాయతీ కుభీర్ ఉపాధి హామీ కూలీలు ఎంపీడీఓకు కలిసి సమస్య విన్నవించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ తమ గ్రామాల్లో ఉపాధిహామీ పనులు కొన్ని వారాలు జరిగాయని మేము పనిచేశామని తెలిపారు. రెండు వారానికి సంబంధించిన పైసలు వచ్చాయని అన్నారు. అవి కూడా రూ.300 నుండి రూ.500 వరకు మాత్రమే వచ్చాయని తెలిపారు. చేసిన పనికి అనుగుణంగా పైసలు రాలేదన్నారు. వారానికి ఒక్కో కూలీ దగ్గర నుండి రూ. 100 చొప్పున ఉపాధిహామీ సిబ్బంది వసూళు చేసినట్లు ఆరోపించారు. అయినా తమకు కూలీ పైసలు తక్కువగా వచ్చాయని అన్నారు. కూలీల పైసలు ఇప్పించాలని వార్డు మెంబర్ సాయినాథ్‌తో పాటు గ్రామస్థులు డిమాండ్ చేశారు. లేని యెడల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



# నిర్మల్ వార్త



## విద్యార్థిని ప్రశంసించిన అధ్యాపకులు

లోకేశ్వరం, ప్రభాతవార్త

మండల కేంద్రమైన లోకేశ్వరం సెకండరి పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి 9,8 జిపిఏ సాధించి ఇటీవలే బాసర ట్రిపుల్ ఐటి ప్రకటించి ఫలితాలలో సీటు సంపాధించిన నేపథ్యంలో విద్యార్థి తెడ్డు లోకేష్‌ను ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు , బంధువులు ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి తాము విద్యార్థుల ప్రతిభ, మేధాశక్తిని వెలికి తీసేందుకు అహర్నిశలు శ్రమించి బోధించిన విద్యకు నిజమైన సార్థకత అని, విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకున్నప్పుడేనని, గురువులకు ఆనందం, గురుదక్షిణ అంతకు మించిన సంతోషం మరొకటి లేదని తెలియజేశారు.

## విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి

లోకేశ్వరం, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులు విస్తృతంగా విజృంభించే అవకాశం ఉందని మండల ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండాలనేదే తన ముఖ్య ఉద్దేశమని డాక్టర్ హారిక అన్నారు. లోకేశ్వరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో పిహెచ్‌సి ఆధ్వర్యంలో బుధవారం రోజున విద్యార్థులకు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చూపించ రాదని వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలే ప్రమాదం ఉంది కావున ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తి నట్లయితే తమను సంప్రదించి చికిత్స తీసుకోవాలని, తదితర జాగ్రత్తలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎంపిటిసి జై సాగర్‌రావు, ప్రదానోపాధ్యాయులు రమేష్‌కుమార్, సూపర్‌వైజర్ కమల, ఏఎన్ఎం సునిత, భోజన బాధ్యుణ గంగన్న, ల్యాబ్ టెక్నిషియన్ మహేష్, ఆశా వర్కర్లు, పాఠశాల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## దౌర్జన్యం చేస్తే ఊరుకునేది లేదు

ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త

రాష్ట్రంలో బీజేపి నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం దౌర్జన్యంగా దాడులు చేస్తున్నారని ఆరోపిస్తూ బుధవారం పట్టణ కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పెంబి జడ్పిటిసి జానుబాయి మాట్లాడుతూ ఢిల్లీలో లిక్కర్ కుంభగోణంలో సీఎం కూతురు కల్వకుంట్ల కవిత అవినీతి అక్రమాలకు భయపడి రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం తెలంగాణ రాష్ట్ర బీజేపి అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర అడ్డుకుని దౌర్జన్యం చేస్తున్న గుండాల ప్రభుత్వం పైన రాష్ట్ర డిజిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పులువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల పక్షాన ప్రజా సంగ్రామ యాత్రను కొనసాగించే అనుమతులు ఇచ్చి సరైన రక్షణ కల్పించాలని కోరుతూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జడ్పిటిసి భుక్య జానుబాయి, పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్, పడాల శేఖర్, మోర్చా జిల్లా అధ్యక్షుడు టెకర భీంరావు, బీజేపి మండల అధ్యక్షుడు టేకు ప్రకాష్; తులాల సదాశివ్, ధర్మాజీ కిష్టయ్య, కోడిమేల లక్ష్మణ్, బీజేవైఎం జిల్లా ప్రదాన కార్యదర్శి పుప్పాల ఉపేందర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యాక్షుడు సందుపట్ల శ్రావన్‌కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాడిదాల సుధాకర్, మండల ప్రదాన కార్యదర్శి పెద్ది రమేష్, ఉపాధ్యాక్ష/డు ఇనుముల స్వామి, బీజేపి జిల్లా సీనియర్ నాయకులు పొద్దుటూరి గోపాల్‌రెడ్డి, నాయకులు తోకల బుచ్చన్న యాదవ్, సింహారాజుల ఆనంద్ దాడే మల్లయ్య, తిరుమల గిరి, అసం సాయికృష్ణ, గంగాధర్, బూత్ అధ్యక్షులు వెంకటేష్, పుల్లయ్య, పోశలింగు, సురేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.







# ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

**✪ నేడు రక్తదాన శిబిరం ✪ మందమర్రి వీటిసి మేనేజర్ శంకర్**

మందమర్రి,ప్రభాతవార్త

మందమర్రి పట్టణ కేంద్రంలోని వృత్తి గనుల శిక్షణ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణ పొందిన బదిలీ వర్కర్ల సమావేశంలో ఆ సంస్థ వీటిసి మేనేజర్ శంకర్ మాట్లాడుతూ నేడు రెడ్‌క్రాస్ సొసైటి మంచిర్యాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో శిక్షణ పొందుతున్న బదిలీ వర్కర్లు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన సూచించారు. మీరు చేసే రక్తదానం తలసేమియా,సికిల్‌సెల్ ఎనిమియా, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి, గర్భిణిలకు ప్రసవ సమయంలో ఎంతో ఉపయోగకరమని వారికి ప్రాణాలు నిలిపిన వారవుతారని ఆయన తెలిపారు. అనంతరం రెడ్‌క్రాస్ సొసైటి మంచిర్యాల సంబంధించిన కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తల సేమియా వ్యాధి ఏ విధంగా వస్తుంది దానిని అరికట్టవల్సిన పరిస్థితులు, తలసేమియా బాధితులు పడుతున్న ఆవేదన గురించి కుప్తంగా వివరించారు. రక్తదానం చేసిన తర్వాత రక్తం నిల్వ చేసే పరిస్థితులు, దానికి అయ్యే ఖర్చు, వ్యాధి నిర్ధారణ పరీక్షల గురించి కూలంకూషంగా వివరించారు. అనంతరం అసిస్టెంట్ మేనేజర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో ప్రతీ పౌరుడు తన వంతుగా కృషిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటి మంచిర్యాల చైర్మన్, వీటిసి సిబ్బంది,బదిలీ వర్కర్లు, పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

- ☆ జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి
- ☆ మండల అభివృద్ధికి సమిష్టిగా కృషిచేయాలి పిలుపు
- ☆ అధికారులు తీరు మార్చుకోవాలని హెచ్చరిక

జైనూర్,ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, అధికారులు విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు ఉంటాయని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కుమ్ర తిరుపతి అధ్యక్షతన ప్రారంభం కాగా ముఖ్య అతిథిగా జడ్పీ చైర్‌పర్సన్ పాల్గొన్నారు. ఆయా శాఖల అధికారులు వారి వారి శాఖ పరమైన వివరాలు వెల్లడిస్తుండగా నివేధికలు లేకుండా సర్వసభ్య సమావేశానికి హాజరు కావడంపై జడ్పీచైర్‌పర్సన్ ఫైర్ అయ్యారు. శాఖ పరమైన నివేదికలతో సమావేశానికి రావాలని ఆదేశించారు. వ్యవసాయశాఖ ఏఈఓ రాజేందర్ రైతు భీమా కోసం రైతుల నుండి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు గౌరవ సభ్యులు జడ్పీచైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత ఏఈఓపై చర్యలు తీసుకుంటామని జడ్పీచైర్‌పర్సన్ తెలిపారు. పొచ్చంలొద్దిలోని కేజీబివిలో మూడు రోజులుగా విద్యార్థులకు సరిగా భోజనం పెట్టడం లేదని, విషయం ఎంపీడీఓ ప్రభుదయలు జడ్పీచైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు విధుల్లో నిర్లక్ష్యం చేస్తున్నారని, ఎక్కడ గ్రామాల్లో నిరుసరఫరా కావడం లేదని గౌరవ సభ్యులు అగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధిహామీలో పని చేస్తున్న ఆపరేటర్ సరిగా విధులకు హాజరు కావడం లేదని, దీంతో పనులు వేరీరంగా జరగడం లేదని, బిల్లు విషయంలో అడిగితే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. జామ్ని గ్రామ




పంచాయతి మాడల్ గ్రామ పంచాయతీగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని, తమకు తెలియకుండానే అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ రాహుల్ అన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎనలేని కృషిచేస్తుందని అన్నారు. అధికారులు , ప్రజా ప్రతినిధులు సమిష్టిగా మండల అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పల్లె ప్రగతిలో వంగి ఉన్న విద్యుత్ స్తంభాలు సరి ఎందుకు చేయలేదని, విద్యుత్ అంతరాయం ఎందుకు కలుగుతుందని అధికారులను మందలించారు. తీరు మార్చుకోకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గ్రామాలు తిరుగుతూ వారం రోజులోలన గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిష్కరించాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువైద్య సిబ్బంది స్థానికంగా ఉండకపోవడం , విధుల పట్ల నిర్లక్ష్యం చేయడం మానుకోవాలని లేకుండే విధుల్లోంచి తప్పిస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద 160 మంది , షాదిముబారక్‌లో 74 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటికే 130 మందికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మిగితా వారికి కూడా త్వరలోనే డబ్బులు అందుతాయన్నారు. గ్రామాల్లోని 34 అంగన్‌వాడీ కేంద్ర భవనాలకు మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. నూతనంగా పింఛన్ కోసం 690 మంది దరఖాస్తులు చేసుకోగా వారికి పింఛన్‌లు మంజూరు అయ్యాయని ,74 మందికి జారి అయినా పింఛన్ కార్డులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అబుతాలిబ్, మార్కెట్ కమిటి చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, ఎంపిపి కుమ్ర తిరుమల వైస్ ఎంపిపి చిర్లె లక్ష్మణ్, తహసీల్దార్ సాయన్న, ఎంపిడిఓ ప్రభుదయ, మండల విద్యాధికారి కుడ్మెత సుధాకర్, అన్నిశాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఉన్నారు.



# బాధిత కుటుంబానికి జనని టీం సభ్యుల భరోసా

ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన పంబాల బుచ్చన్నకు ప్రమాద వశాత్తు ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో ఎడమ కాలు మూడు వేళ్ల పూర్తిగా తెగి పోయి బలయిమైన గాయం అయ్యింది. దాని వల్ల ఆ నిరుపేద కుటుంబం దీనావస్తలో ఉందని తెలిసిన టీమ్ జననీ సభ్యులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. రూ. 10వేల ఆర్థిక సహాయం మరియు రెండు నెలలకు సరిపడా సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా జననీ చైర్మన్ తోట సుమిత్ మాట్లాడుతూ ఇలాంటి పరిస్థితులలో బాధిత కుటుంబాలకు అండగా టీమ్ జననీ నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీమ్ జనని సభ్యులు తోట సత్యం మాజీ వైస్ ఎంపిపి తోట భీమేశ్వర్, అడ్వకేట్ వెంకట్ మహేంద్ర, చింతపండు రవి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త



## టీఆర్ఎస్‌లో పలువురి చేరికలు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

సిర్పూర్(టి) మండలంలోని చింతకుంట సర్పంచ్‌తో పాటు 100 మంది యువకులు ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా వారికి పార్టి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చింతకుంట గ్రామానికి అంతర్గత రహదారులతో పాటు గ్రామ ప్రజల చిరకాల కోరిక చింతకుంట, హీరాపూర్ వంతెనను మంజూరు చేస్తానని అన్నారు. నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట గ్రామ సర్పంచ్ అజ్మీర పుష్పలత, సీనియర్ నాయకుడు మహేందర్ నాయక్, సిర్పూర్ (టి) గ్రామ పంచాయతీ కోఆప్షన్ మెంబర్ కిజర్ హుస్సేన్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాణ్యమైన ఉపాధి పనులు చేయాలి

కెరమెరి,ప్రభాతవార్త

ఉపాధిహామీ పథకంలో చేపట్టే పనులు ఉండేలా చూడాలని ఎంపీడీఓ సత్యనారాయణ సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఈజీఎస్ పనుల్లో కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు చేసిన పనులు పగడ్బందీగా ప్రయోజనకంగా ఉండాలని పేర్కొన్నారు. దీంతో పాటు గ్రామాల్లో నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలని, నాటిన మొక్కలు సురక్షితంగా ఎదిగేలా బాధ్యత వహించాలన్నారు. అనంతరం ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎంపీడీఓగా అవార్డు తీసుకున్న సత్యనారాయణను పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్, ఎంపీడీఓ సిబ్బంది శాలువాతో సన్మానించారు.

## ఐట ఆధ్వర్యంలో విద్యాసామాగ్రి పంపిణి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

ఆలిండియా ఐడిల్ టీచర్స్ అసోసియేషన్ (ఐట) ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతిలో 9.5 సాధించిన అంకిత, అశ్వీత్‌లతో పాటు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఉర్దూ, తెలుగు మీడియం విద్యార్థులకు విద్యాసామాగ్రిని డీఈఓ అశోక్‌తో కలిసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో భట్టుపల్లి ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వర్‌రావు, ఐట స్టేట్ సెక్రటరి నజీర్‌హైమద్, ప్రెసిడెంట్ హిమాయిత్‌అలీ, వైస్ ప్రెసిడెంట్ అజీజ్‌ఖాన్, సెక్రటరి గులాం ముస్తఫా, ఖలీలొద్దీన్, మెరాజ్‌హైమద్ ఖాన్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# జ్వరంతో ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి

✪ న్యాయం చేయాలంటూ అంతర్రాష్ట్రీయ రహదారిపై కుటుంబ సభ్యుల ధర్నా





ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

జ్వరంతో ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థి మృతిచెందిన సంఘటన కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బెజ్జూర్ మండలం మొగవెల్లి గ్రామానికి చెందిన ఆలం మల్లయ్య -బిచ్చుబాయి దంపతులకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు కాగా ఇప్పటికే కుమార్తెల్లో ఇద్దరు మృతిచెందారు. కుమారుడు రాజేష్ పెంచికల్‌పేట్ మండలం ఎల్లూర్ ఆశ్రమ పాఠశాలలో ఈ యేడాది పదో తరగతి చదువుతున్నాడు. శనివారం సాయంత్రం విద్యార్థికి జ్వరం వస్తుందనే సమచారాన్ని పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులకు అందించారు. దీంతో తల్లిదండ్రులు ఆదివారం విద్యార్థిని పాఠశాల నుండి స్వగ్రామం తీసుకెళ్లి అక్కడ స్థానిక వైద్యులకు చికిత్స నిమిత్తం చూపించారు. అప్పటికే జ్వరం తగ్గకపోవడంతో కాగజ్‌నగర్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం చేర్పించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచనల మేరకు ఆదిలాబాద్ రీమ్స్ ఆసుపత్రికి తరలించే క్రమంలో బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరే సరికి విద్యార్థి మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి న్యాయం చేయాలంటు మృతదేహంతో ధర్నా నిర్వహించారు. విద్యార్థి సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువైందని దీంతోనే విద్యార్థి మృతిచెందాడని తెలిపారు. హాస్టల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అదే విధంగా కుటుంబ సభ్యులకు రూ. 15 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీటిడిఓ మణెమ్మ, ఆర్డివో దత్తు, డీఎంహెచ్ఓ ప్రభాకర్‌రెడ్డిలు కుటుంబ సభ్యులకు నచ్చజెప్పడానికి ప్రయత్నించినప్పటికి వారు అంగీకరించలేదు. సమస్య పరిష్కారం కోసం మృతదేహంతో పట్టణంలోని అంబేద్కర్‌చౌక్ అంతర్రాష్ట్రీయ రహదారి వద్ద ధర్నా నిర్వహించారు. దీంతో వారికి, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో ఇరువైపు ట్రాఫిక్ స్తంభించింది. ఈ క్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ , సీఐ రాణాప్రతాప్ ఆధ్వర్యంలో పోలీసులు మృతదేహాన్ని ఆటోలో వేసుకుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ప్రత్యేక అంబులెన్స్‌లో పోలీసుల పహారా మధ్య జిల్లా కేంద్రం నుండి వారి గ్రామానికి పంపించారు. ధర్నా చేస్తున్న విద్యార్థి, రాజకీయ, ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని వదిలిపెట్టారు. అధికారులు విద్యార్థి కుటుంబానికి ఎటువంటి భరోసా కల్పించకపోవడంపై పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఒకాకొక కొడుకు మృతిచెందడంతో తల్లి శోకసముద్రంలో మునిగింది.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## నిర్ణీత సమయంలోపు దుకాణాలను మూసివేయాలి

✣ పట్టణ సీఐ రవీందర్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణ దుకాణ యజమానులు నిర్ణేత సమయంలోపు తమ దుకాణాలను బంద్ చేయాలని పట్టణ సీఐ రవీందర్ తెలిపారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో మర్చంట్ అండ్ క్లాత్ అసోసియేషన్ పీఎస్‌టిలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ సూచనల మేరకు కొన్ని రోజుల పాటు పట్టణంలోని దుకాణాలను రాత్రి 8.30గంటల లోపు బంద్ చేయాలని యజమానులకు సూచించారు. పట్టణ దుకాణ యజమానులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మర్చంట్ అండ్ క్లాత్ అసోసియేషన్ పీఎస్‌టిల సభ్యులు, దుకాణయజమానులు పాల్గొన్నారు.



## ఇన్‌స్పైర్ నామినేషన్‌ను సకాలంలో పూర్తిచేయాలి

కౌటాల,ప్రభాతవార్త

ఆన్‌స్పైర్ నామినేషన్‌ను సకాలంలో పూర్తిచేయాలని జిల్లా సైన్స్ అధికారి మధు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కౌటాల, చింతలమానేపల్లి మండలాల ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం మండల, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ పాఠశాల నుండి 6 నుండి 10వ తరగతి వరకు చదివే ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేసి వారి బ్యాంక్ ఖాతా, అప్లికేషన్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఒక్కో విద్యార్థికి రూ. 10వేలు ప్రభుత్వం జమచేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్ర పతి భవనానికి ఆహ్వానం ఉంటుందన్నారు. ఇన్‌స్పైర్‌లో ఎంపికైన విద్యార్థులకు ఎన్ఐటి,ఐఐటిలో రెండు సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు సకాలంలో పూర్తి చేయకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ సోమయ్య, డీఆర్‌పిలు తిరుపతి, లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.




## నూతన ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముధోల్,ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఇటీవల నిర్మింపబడ నూతన ఆసుపత్రి (న్యూ లైఫ్) భవనాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి బుధవారం ప్రారంభిచంఆరు. ఆసువత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించిన నాయకులకు ప్రజా ప్రతినిధులు ఆసుపత్రి యాజమాన్యం శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రారంభోత్సవ అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించి తమ పేరును నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దామోదర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు అఫ్రోజ్‌ఖాన్, స్థానిక సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, మాజీ పీఏసిఎస్ ఛైర్మన్ సురేందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ ఖలీద్, పిఏసీఎస్ డైరెక్టర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో సిలబస్ పూర్తిచేయాలి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త



సకాలంలో సిలబస్‌ను పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్ఆర్ఓ కాలనీలో గల ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు డీఈఓను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష తెలంగాణ క్వాలిటి కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పర్శ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు శ్రీధర్, శ్యామ్‌రావు, మడావి జంగు, వేణు, ఆశలత, తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్లపై నిరసన తెలిపిన వీఆర్ఏలు

దహెగాం, ప్రభాతవార్త

న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని కోరుతూ వీఆర్ఏలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 31వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కె.సాయికుమార్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌లు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఆరోపించారు. 31వ రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. రెండేళ్ల క్రితం అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసిఆర్ ప్రకటించిన వీఆర్ఏల పే స్కేల్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారుతి, జిల్లా కోకన్వీనర్ వసంత్‌రావు, మండల సహాయ కార్యదర్శులు విజయ్‌కుమార్, కళావతి , సంఘం సభ్యులు మధు, రవి,రమేష్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని పాఠశాల సీజ్

కౌటాల, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సదాశివ్ పేట ఏరియాలో గల అనుమతి లేని ప్రైవేటు పాఠశాల వాహిని స్కూల్‌ఆఫ్ ఎక్సలెన్స్‌ను సీజ్ చేసినట్లు మండల విద్యాధికారి సోమయ్య తెలిపారు. ఈ పాఠశాలకు ఎలాంటి ఓపెనింగ్ అనుమతులు లేనందున జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం బుధవారం పాఠశాల తనిఖీ చేసి సీజ్ చేసినట్లు తెలిపారు. మండలంలోని ప్రైవేటు పాఠశాలలు నియమనిబంధనలు పాటించాలని లేని యెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



# హెచ్‌సిఎల్ ఎర్లీ కెరీర్ ప్రోగ్రాంతో ఉపాధి అవకాశాలు

**- కలెక్టర్ ఆర్‌వి కర్ణన్**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** టెక్‌బి హెచ్‌సిఎల్ ఎర్లీ కెరీర్ ప్రోగ్రాంలో చేరి నేర్చుకుంటూనే ఉపాధి అవకాశం పొందాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి టెక్నాలజీని కెరీర్‌గా ఎంచుకుని ఉపాధి కోరుకునే వారికి ఇది గొప్ప అవకాశమని తెలిపారు. భారతదేశంలో నివసించే వారు మ్యాథ్స్, బిజినెస్ మ్యాథ్స్‌లో 2021, 2022 ఇంటర్మీడియట్ బోర్డు పరీక్ష ఉత్తీర్ణులై 60 శాతం ఓవరాల్, 60 శాతం గణితంలో మార్కులు పొందిన వారు అర్హులని తెలిపారు. సాఫ్ట్‌వేర్ డెవలపర్, అనలిస్టు, డిజైన్ ఇంజనీర్, డేటా ఇంజనీర్, సపోర్ట్ అండ్ ప్రాసెస్ అసోసియేట్ తదితర ఉద్యోగాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. టెక్‌బి ప్రోగ్రాంలో చేరిన విద్యార్థులకు శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత హెచ్‌సిఎల్ కంపెనీలో ఫుల్ టైం ఉద్యోగులుగా నియామకం ఉంటుందన్నారు. ఈ ప్రోగ్రాంలో భాగంగా క్లాస్ రూమ్ ట్రైనింగ్, ఇంటర్న్‌షిప్ ఉంటాయని పేర్కొన్నారు. రూ.10,000 స్టైఫండ్ ఇవ్వబడునని అన్నారు. ప్రోగ్రాం పూర్తి చేసిన తర్వాత ఉద్యోగాన్ని బట్టి ఏడాదికి రూ.2.4 లక్షల వేతనంలో కెరీర్ ప్రారంభం అవుతుందన్నారు. అనంతరం అభ్యర్థులు బిట్స్ పిలాని, శస్త్ర యూనివర్సిటీ అందించే గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాంను చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈటెక్ బి ఒక సంవత్సరం శిక్షణకు అయ్యే రూ.1.18 లక్షల ఫీజును ఎడ్యుకేషనల్ లోన్ ద్వారా చెల్లించే వెసులుబాటు హెచ్‌సిఎల్ కల్పిస్తుందన్నారు. ఈ ప్రోగ్రాంలో జాయిన్ అవ్వడానికి సంబంధించిన సెలక్షన్ డ్రైవ్ ఈ నెల 29న, హెచ్‌సిఎల్ కంపెనీ ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. రిజిస్టర్ చేసుకుని ఈ నెల 29న ఎస్సారార్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో హాజరు కావాలని కలెక్టర్ అన్నారు. ఎస్సెస్సీ, ఆధార్ కార్డు, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు వెంట తీసుకురావాలని ఆయన తెలిపారు. 29న డ్రైవ్‌లో రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఉంటాయని, అభ్యర్థులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. ఇతర వివరాలను 7569177071 నెంబర్లను సంప్రదించాలని, ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవా గుణం కలిగి ఉండాలి

**- ఆపదలో ఉన్నవారికి సహాయం చేస్తే మనసు తృప్తి చెందుతుంది**

**- మంత్రి కొప్పుల ఈశ్వర్ - దిశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభా సేవా పురస్కారాలు**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** దిశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరోనా క్లిష్ట పరిస్థితుల్లో విశిష్ట సేవలు, అంత్యక్రియలు, ఫుడ్ డొనేషన్, బ్లడ్ డొనేషన్ 3 కేటగిరీలో సేవలు అందించిన వారికి ప్రతిభా సేవా పురస్కారాలు జగిత్యాల పట్టణ శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో అందజేసిన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్. మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పి ఛైర్మన్ మాట్లాడుతూ కరోనా సమయంలో విశిష్ట సేవలు అందించిన అందరికి ప్రత్యేక అభినందనలు అని అన్నారు. ప్రతి ఒక్కరు ఏ వృత్తిలో ఉన్న సేవ చేయాలని ఉద్దేశం ఉండాలని అప్పుడే వనవతా విలువలు పెరుగుతాయని, ఇతరులకు ఎదైన సహాయం చేసినపుడు మనపుడు మనసు సంతోషంగా ఉంటుందని పెర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా క్లిష్ట పరిసితుల్లో కూడా ధైర్యంగా సేవలు అందించిన ప్రజా సేవకులకు అభినందనలు అన్నారు. ఎంతో మంది ప్రాణాలు కాపాడారని పోలీస్, రెవిన్యూ, ఆశా, ఆసుపత్రి సిబ్బంది ఇతర సామాజిక సేవకులు అందరి కృషి వెలకట్టలేనిది అని అన్నారు. మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్క విభాగం అందరూ ప్రభుత్వ ఆదేశం ప్రకారం కష్టపడి పని చేశారని కొంత మంది ప్రయివేటు వ్యక్తులు సైతం ప్రాణాలను తెగించి సేవలు అందించారని, వారు నిజంగా గొప్పవారు అని ప్రతిభా పురస్కారం ద్వారా భవిష్యత్తులో మరింత సేవలు అందించడానికి ప్రోత్సాహకరంగా ఉంటుందని, మీ సేవల ద్వారా ప్రజలకు, ప్రభుత్వానికి ఉపయోగకరంగా ఉంటుందని, మంచి పనులు చేసే వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, నిర్వాహకులు ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎమ్ఎస్ ఛైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, పాక్స్ చైర్మన్ సుమన్ రావు, జెడ్పిటిసి జలేంధర్, బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ రవీందర్ రెడ్డి





# ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడి సరికాదు

**- ఆరోపణలు చేసేది వారే దాడులకు దిగేది వారే - మతం పేరుతో రాజకీయాలు మంచిది కాదు**

**- రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడి చేయడం సరియైన పద్ధతి కాదని రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు, లతో కలిసి శుభం గార్డెన్‌లో మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న నేపథ్యంలో ఓర్వలేక బిజెపి నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఆరోపణలు చేసేది వారే దాడులకు దిగేది వారే మతం పేరుతో రాజకీయాలు మంచిది కాదు అని కొప్పుల అన్నారు. తెలంగాణ బాగు పడటం బిజెపికి ఇష్టం లేదు. పోలీసులపైకి రాళ్ల రువ్వడం, మత విద్వేషాలు రెచ్చగొట్టడం, అబద్దాలు చెప్పడం బిజెపి సంస్కృతి అని అన్నారు. తెలంగాణలో రైతులకు ఉచితంగా కరెంట్ ఇస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఇరికాటంలో పెడుతూ బ్లాక్‌మేయిల్ రాజకీయాలు చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే ప్రోత్సహించాల్సింది పోయి ఇబ్బందులకు కేంద్ర ప్రభుత్వం గురిచేస్తుందన్నారు. ఒకప్పటి బిజెపి అంటే క్రమశిక్షణ కలిగిన పార్టీగా పేరు ఉండేది కాని ఇప్పుడు బిజెపి నాయకులు బ్లాక్ మెయిల్, చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. నా 40 ఏండ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి రాజకీయం ఎప్పుడు చూడలేదన్నారు. ఎమ్మెల్సీ కవితపై నిరాధారమైన ఆరోపణలు చేయడం, ప్రతి రోజు రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు. ఎమ్మెల్సీ కవితపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తున్నాం అని కొప్పుల అన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత, డిసిఎమ్ఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, జడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

మొదటి పేజీ తరువాయి



సిఎం కెసిఆర్ వెంట సిఎస్, మంత్రులు, ఉన్నతాధికారులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ భవనంలో అదనపు కలెక్టర్ ఛాంబర్, సమావేశ మందిరాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. సిఎం హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం హెడిప్యాడ్ సిద్ధం చేయాలని, 100 మీటర్ల మేరకు ఎలాంటి నిర్మాణాలు లేకుండా జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నూతన కలెక్టరేట్ వెను భాగంలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు వే గవంతం చేయాలని, అవసరమైతే జాలి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కాంపౌండ్ వాల్ ముందు భాగంలో ఆకర్షణీయంగా మొక్కలు నాటాలని, కలెక్టరేట్‌ను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి డెకరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నూతన కలెక్టరేట్ భవన పరిసరాలలో అవసరమైన చోట్ల బ్యారికేడ్ ఏర్పాటు చేయాలని, వివిఐపిల నేపథ్యంలో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన ంతరం జిల్లా కలెక్టర్ సిఎం కెసిఆర్ బహిరంగ సభ స్థలి ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. సభ వేదిక నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఈఈఆర్అండ్‌బి నరసింహాచారి, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, డిఈఆర్అండ్‌బి రాములు, పెద్దపల్లి తహశీల్దార్ సుధాకర్, సంబంధిత అధికారులున్నారు.

## కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**- బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థుల వేలిముద్రలు సేకరణ**

**- అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి**

**- జిల్లాలో మొత్తం 30 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**

**- పరీక్షలకు 8703 మంది అభ్యర్థులు - జిల్లా ఎస్పి సింధూ శర్మ**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి సింధూ శర్మ పేర్కొన్నారు. ఈ నెల 28న ఆదివారం రోజున జరుగు కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష ఉన్నందున జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పరీక్షల రీజనల్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిడెంట్లకు అబ్జర్వర్లకు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు, కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు సంబందిచి ఏర్పాట్లపై సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆగస్టు 28న నిర్వహించబోయే కానిస్టేబుల్ పోస్టుల నియామక ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో మొత్తం 30 పరీక్ష కేంద్రాలను (జగిత్యాల24, కోరుట్ల06) ఏర్పాటు చేయడం జరిగిందని, 8703 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అవుతారని తెలిపినారు. ఉదయం 10:00 గం నుండి మధ్యాహ్నం 1.00 గం వరకు నిర్వహించబడే ఈ రాత పరీక్షకు సజావు కొనసాగించేందుకు పోలీసు శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని రాత పరీక్షను సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలని సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండి ఫర్నిచర్, గాలి, వెలుతురు, నీటి వసతి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అభ్యర్థుల నుండి గుర్తింపు కొరకు బయోమెట్రిక్ పద్దతిలో వేలిముద్రలు తీసుకోవడం జరుగుతుందని, టెక్నికల్ ప్రాబ్లమ్స్ లేకుండా చూడాలని, ఫింగర్ ప్రింట్ రానివారికి మాన్యువల్ పద్దతిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, డిఎస్పి ప్రకాష్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిఐలు రాజశేఖర్ రాజు, కిషోర్, కృష్ణ కుమార్, రమణమూర్తి, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ సరిలాల్, వివిధ కళాశాల ప్రిన్సిపల్స్, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిడెంట్లు, రూట్ అధికారులు, ఐటికోర్ సిబ్బంది పాల్గొన్నారు.

